APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | గురువారం | 11 జూన్ 2026 | సంపుటి : 17 | సంచిక : 270 | పేజీలు : 12 | వెల : 5/-



వైద్య కళాశాలల్లో 433 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు 2 లో..


## రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్




## ఫుట్‌పాత్‌లు లీజుకు ఎలా ఇస్తారు?

- ప్రభుత్వానికి హైకోర్టు ప్రశ్నల వర్షం
- పాదచారులు నడిచేదెలా అని నిలదీత
- మెట్రోస్టేషన్ల కింద లీజు వ్యవహారం
- విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం
- పాదచారులకు ఇబ్బంది కలిగించడంపై ఆగ్రహం



2 లో..








# కాంగ్రెస్ పాపాలను కడిగేస్తున్నాం

- పుష్కర కాలంలో అనేక మార్పులు తీసుకుని వచ్చాం
- మాటలతో కాకుండా చేతలతో అభివృద్ధి చూపాం
- కాంగ్రెస్ పాలనలో వ్యవస్థల ధ్వంసం... వేలకోట్ల కుంభకోణాలు
- 2014కు ముందు.. ఇప్పుడు దేశ పరిస్థితిని ప్రజలు గమనించాలి
- 'వికసిత్ భారత్ 2047' దిశగా అడుగులేస్తున్నాం
- 12 ఏళ్లు ప్రధానిగా పనిచేసే అవకాశం ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు
- ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాల భేటీలో మోడీ ప్రసంగం

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

కాంగ్రెస్ హయాంలో దేశంలో అనేక సమస్యలు ఉండేవని.. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక మార్పులు తెచ్చామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక దేశ ప్రజల్లో నమ్మకం పెరిగిందన్న ఆయన.. దేశాభివృద్ధికి స్థిరమైన ప్రభుత్వం ఉండాలని ప్రజలు కోరుకున్నారని చెప్పారు. ప్రధానిగా 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఢిల్లీలో జరిగిన ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సదస్సుకు ప్రధాని మోదీ హాజరై ప్రసంగించారు. ఎక్కువ కాలం ప్రధానిగా ఉండే అవకాశం ఇచ్చిన దేశప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్డీయేలో ఉన్న అన్ని పార్టీలకు ఈ



విజయం దక్కుతుందన్న ఆయన.. దేశ రాజకీయాల్లో నేడు చారిత్రకమైన రోజుగా అభివర్ణించారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వ్యవస్థలు ధ్వంసమయ్యాయి. రూ.వేల కోట్ల కుంభకోణాలు జరిగాయి. అభివృద్ధి రేటు దారుణంగా ఉండేది. మేం వచ్చాక రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాల అభివృద్ధిపై దృష్టి పెట్టాం. ఇంటర్నెట్ వాడేవాళ్ల సంఖ్య 25కోట్ల నుంచి వంద కోట్లకు పెంచాం. భారత్ 2014కు ముందు.. ఇప్పుడెలా ఉందో గమనించాలి. ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన తర్వాత పెను మార్పులను ప్రజలు బేరీజు వేసుకోవాలి. కేవలం 12 ఏళ్లలోనే ఇన్ని మార్పులు తీసుకొచ్చాం. మా పథకాలు,

మిగతా 2వ పేజీలో..



## దేశం కోసం ఏర్పడ్డదే ఎన్‌డిఎ

- జాతి ప్రయోజనాలే లక్ష్యంగా పాలన
- దేశ ఔన్నత్యాన్ని ఇనుమడింప చేసిన మోడీ
- ఎన్‌డిఎ పక్షాల భేటీలో మోదీని అభినందించిన బాబు

2 లో..



## ఫ్రెండ్లీ పోలీసింగ్ సాధారణ ప్రజలకే

- రౌడీలు, గూండాల పట్ల కఠినంగానే వ్యవహరిస్తాం
- గంజాయి సాగు చేస్తే రైతు సంక్షేమ పథకాలు నిలుపుదల
- సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచుతున్నాం
- తెలంగాణ డిజిపి సివి ఆనంద్ స్పష్టీకరణ

2 లో..

## భార్యను చంపిన రియల్టర్


- అనుమానంతో కాల్పులు
- అక్కడికక్కడే మృతి చెందిన ఇల్లాలు
- హైదరాబాద్‌లో దారుణం

2 లో..



## సర్.. 25 నుంచి షురూ

- పకడ్బందీగా నిర్వహించాలని ఎస్ఈసీ సుదర్శన్‌రెడ్డి ఆదేశం
- మాస్టర్ ట్రైనర్స్, డేటా ఆపరేటర్లతో వీడియో కాన్ఫరెన్స్
- సర్ ప్రక్రియ నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు
- ఐటిని వినియోగించుకోవాలని ఎస్ఈసీ సందేశం



**హైదరాబాద్, నీలగిరివార్త :**

ఈనెల 25 నుండి ప్రారంభం కానున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఐటి విరివిగా వాడుకోని ఓటరు నమోదు పక్రియలో పూర్తి పారదర్శకంగా ఎలాంటి తప్పులకు తావివకుండా ఎస్ఐఆర్ పక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఎస్ఐఆర్ పక్రియలో భాగంగా ఐటి వినియోగంపై జిల్లా, మండల స్థాయి మాస్టర్ ట్రైనర్స్, ఐటి సపోర్ట్ టీం, డేటా ఆపరేటర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఐఆర్ పక్రియలో ఐటి అంశం అత్యంత కీలకమైనదని, దానిని సిబ్బంది విరివిగా వాడుకొని ఎస్ఐఆర్ పక్రియను వేగవంతం, సమర్థవంతంగా చేపట్టేందుకు దోహదపడుతుందని, అంతేకాకుండా ఓటరు జాబితా రూపొందించడంలో పారదర్శకత ఉంటుందని తెలిపారు. అలాగే ఓటర్లు ఆన్‌లైన్ ద్వారా తమ పేరును ఎన్యుమరేషన్ చేసుకోవడానికి

మిగతా 2వ పేజీలో..



## దర్శక దిగ్గజం భారతీరాజా కన్నుమూత

- తమిళ చిత్రపరిశ్రమ దిగ్భ్రాంతి
- బిఆర్ఎస్ నేత కెటిఆర్ సంతాపం
- భారతీరాజా భౌతికకాయం వద్ద సిఎం విజయ్ నివాళి
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం

2 లో..



### ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామంటే

## బండకేసి కొడతారు

- టోక్యో, సింగపూర్‌తో పోటీపడేలా ఫ్యూచర్ సిటీ
- ప్రపంచానికి దిక్సూచిగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- అభివృద్ధిని అడ్డుకోవడమే బిజెపి, బిఆర్ఎస్ పని
- ఫ్యూచర్ సిటీ అభివృద్ధి సంస్థను ప్రారంభించిన సిఎం రేవంత్



**హైదరాబాద్, నీలగిరివార్త :**

ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని కొందరు మాట్లాడుతున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తు నగరాన్ని రద్దు చేస్తామంటే బండకేసి కొడతారని హెచ్చరించారు. బుధవారం భారత్ ఫ్యూచర్ సిటీలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి సంస్థ భవనాన్ని ప్రారంభించారు. అలాగే లోగో, వెబ్‌సైట్‌ను సీఎం ఆవిష్కరించారు. అలాంటి వారికి రాజకీయంగా భవిష్యత్ ఉండదని విమర్శించారు. ఔటర్ రింగ్‌రోడ్‌ను బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. అభివృద్ధి జరగొద్దని కుట్రలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఇప్పుడు ఫ్యూచర్ సిటీని అడ్డుకునేందుకు యత్నిస్తున్నారని దుయ్యబట్టారు. శుక్రాచార్యుడు ఫామ్‌హౌస్‌లో ఉన్నారని ఎద్దేవా చేశారు. మారీచుడు, సుభాహు జనంలోకి వచ్చారని సెటైర్లు గుప్పించారు. వీళ్లంతా కలిసి తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఫైర్ అయ్యారు. కడుపునిండా విషం నింపుకొని కుట్రలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఏడ్చేవాళ్లు ఏడవండి.. తాము అభివృద్ధి

మిగతా 2వ పేజీలో..



## పీసా చట్టం ఆదివాసీల స్వాభిమానానికి ప్రతీక

- గిరిజన హక్కుల పరిరక్షణకు చట్టం కీలకం
- పీసా చట్టంపై వర్క్‌షాపు ప్రారంభించిన మంత్రి సీతక్క

2 లో..



## రేవంత్ రెడ్డికి ఓటమి తప్పదు

- తెలంగాణలో ఇక బిజెపిదే తదుపరి అధికారం
- బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ జోస్యం

2 లో..



2 లో..

## 127 మంది సైబర్ నేరస్తుల అరెస్ట్

సైబర్ సెక్యూరిటీ బ్యూరో వెల్లడి

## వచ్చే వేసవికల్లా 'మేడిగడ్డ'కు మెరుగులు!

- త్వరలో సాంకేతిక, హైడ్రాలజికల్ అధ్యయనాల పూర్తి
- సెప్టెంబర్ నాటికి పునరుద్ధరణ డిజైన్లు సిద్ధం
- నవంబర్-డిసెంబర్‌లో పునరుద్ధరణ పనులు ప్రారంభం
- రైతుల ప్రయోజనాలు, ప్రాజెక్టుల భద్రతే ప్రభుత్వ లక్ష్యం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**మేడిగడ్డ, నీలగిరివార్త :**

మేడిగడ్డ బ్యారేజ్‌తోపాటు కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీల పునరుద్ధరణ పనులను అత్యంత శాస్త్రీయ పద్ధతిలో చేపట్టి 2027 వేసవి నాటికి పూర్తిచేసి తిరిగి వినియోగంలోకి తీసుకువస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మెడిగడ్డ బ్యారేజ్ వద్ద జరుగుతున్న సాంకేతిక పరిశోధనలు, హైడ్రాలజికల్ అధ్యయనాలు, జియోటెక్నికల్ పరీక్షలు, గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ సర్వేలు, పునరుద్ధరణ ప్రణాళికల పురోగతిని బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జూలై తొలి వారానికి అన్ని సాంకేతిక, హైడ్రాలజికల్ అధ్యయనాలు పూర్తవుతాయని, అనంతరం సేకరించిన నివేదికలను కేంద్ర జల సంఘం, జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థలకు పంపుతామని తెలిపారు. వాటి సూచనల మేరకు 2026 సెప్టెంబర్ నాటికి పునరుద్ధరణ డిజైన్లను ఖరారు చేస్తామని

మిగతా 2వ పేజీలో..

### ఘనా పారిశ్రామికాభివృద్ధికి

## 'తెలంగాణ' మార్గనిర్దేశం

- 'ఫార్మా హబ్' ఏర్పాటుకు పూర్తిస్థాయి సహకారం
- ఘనా ఉన్నత స్థాయి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, నీలగిరివార్త :**

రిపబ్లిక్ ఆఫ్ ఘనా పారిశ్రామికాభివృద్ధికి మార్గనిర్దేశం చేసేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. అక్కడ ఏర్పాటు చేయనున్న 'ఫార్మా హబ్'కు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆ దేశ ప్రెసిడెన్షియల్ అడ్వైజర్ ఆగస్టస్ ఒబువాడుం టానో నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం సచివాలయంలో బుధవారం మంత్రి శ్రీధర్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా 'తెలంగాణ-ఘనా' మధ్య

మిగతా 2వ పేజీలో..

## మెట్రో స్టేషన్ల కింద లీజుకు ఎలా ఇస్తారు

**పాదచారులకు ఇబ్బంది కలిగించడంపై హైకోర్టు ఆగ్రహం**



**హైదరాబాద్, నీలగిరివార్త :** మెట్రో స్టేషన్ల కింద పాదచారుల కోసం కేటాయించిన ఫుట్‌పాత్ ప్రాంతాల్లో స్టాళ్ల ఏర్పాటుపై తెలంగాణ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాది విజయ్ గోపాల్ కోర్టుకు వివరాలు సమర్పించారు. మెట్రోస్టేషన్ల కింద ఏర్పాటు చేసిన స్టాళ్ల విషయంలో ఇప్పటికే జీహెచ్ఎంసీకి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. దీంతో హైకోర్టు ఫుట్‌పాత్ స్థలాన్ని లీజుకు లేదా అద్దెకు ఎలా ఇస్తారని ప్రశ్నించింది. ఈ అంశంపై సంబంధిత అధికారులు తీసుకున్న చర్యల వివరాలను సమర్పించాలని ఆదేశించింది. ఈ ఫిర్యాదుపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టారో పూర్తి నివేదికను సమర్పించాలని జీహెచ్ఎంసీ, హెచ్ఎంఆర్ఎల్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో తదుపరి విచారణను ఈ నెల 17వ తేదీకి వాయిదా వేసింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో మెట్రోస్టేషన్ల కింద ఏర్పాటు చేసిన స్టాళ్ల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది.

# దేశం కోసం ఏర్పడ్డదే ఎన్‌డిఎ

- జాతి ప్రయోజనాలే లక్ష్యంగా పాలన
- దేశ ఔన్నత్యాన్ని ఇనుమడింప చేసిన మోదీ
- ఎన్‌డిఎ పక్షాల భేటీలో మోదీని అభినందించిన బాబు

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

దేశాభివృద్ధి కోసం నిరంతరం తపించే వ్యక్తి.. ప్రధాని మోదీ అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రధానిగా 12 ఏళ్లు పూర్తి చేసుకున్న మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచదేశాల్లో భారత్ గౌరవాన్ని మోదీ పెంచారని చెప్పారు. రాష్ట్రాల అభివృద్ధికి కూడా కేంద్రం పూర్తిగా మద్దతిస్తోందన్నారు. ఎన్డీయే ఏర్పడింది ఎన్నికల కోసం కాదు.. దేశం కోసం. అధికారం కోసం కాదు.. జాతి ప్రయోజనాల కోసం. రాష్ట్రాల్లో ఎన్డీయే సాధిస్తున్న వరుస విజయాలే మా పనితీరుకు సాక్ష్యం. బిహార్, అస్సాం, పుదుచ్చేరిలో ప్రజలు మళ్లీ మాకు పట్టం కట్టారు. ఆయా రాష్ట్రాల్లో ఈ విజయాలు.. సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు. బెంగాల్.. మళ్లీ దేశానికి మార్గదర్శకంగా నిలిచే రోజు దగ్గర్లోనే ఉంది. ప్రాచీన జ్ఞానం, డిజిటల్ పాలన, ఆవిష్కరణల్లో భారత్‌కు అతిపెద్ద బలం. అడ్డంకులు తొలగించి, స్పష్టమైన విధానాలతో దేశాన్ని మోదీ ముందుకు తీసుకెళ్తున్నారు. ప్రతి భారతీయుడి మనోభావాలు అర్థం చేసుకున్న నాయకుడు.. మోదీ అని చంద్రబాబు అన్నారు. ప్రధానిగా మోదీ గత 12 ఏళ్ల ప్రయాణం... భారత ఆత్మవిశ్వాసానికి ప్రతిబింబమని వ్యాఖ్యానించారు. బుధవారం ఢిల్లీలో జరిగిన ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సదస్సుకు సీఎం చంద్రబాబు హాజరై ప్రసంగించారు. దేశ గర్వించేలా చేయడంతో పాటు, ప్రపంచదేశాల్లో భారతదేశ గౌరవం పెంచేలా ప్రధాని మోదీ విశేష కృషి చేశారని కొనియాడారు. దేశాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూనే రాష్ట్రాల అభ్యున్నతికి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మద్దతుగా ప్రధాని నిలిచినందుకు ధన్యవాదాలు తెలిపారు. సాధారణంగా రాజకీయ కూటములు ఎన్నికల కోసం ఏర్పడతాయని... కానీ ఎన్డీఏ కూటమి ఎన్నికల కోసం కాదని... దేశం కోసం ఏర్పడిందని వ్యాఖ్యానించారు. అధికారం కోసం కాదని... జాతీయ లక్ష్యసాధన కోసం ఎన్డీఏ



ప్రయాణం సాగుతోందని తెలిపారు. దీనికి రాష్ట్రాల్లో వరుసగా ఎన్డీఏ సాధిస్తున్న విజయాలే సాక్ష్యమని చెప్పుకొచ్చారు. బీహార్‌లో 243 స్థానాల్లో 202 స్థానాల్లో గెలుపు ఎన్డీఏపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అసోం గెలుపు మరోసారి విశ్వాసం వ్యక్తం చేసిందని.. పుదుచ్చేరి విజయం కూడా మరోసారి ఎన్డీఏకి మద్దతు తెలిపిందని ప్రస్తావించారు. ఇవి కేవలం ఎన్నికల ఫలితాలు కావని... సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు అని అభివర్ణించారు. ఒకప్పుడు 'ఈరోజు పశ్చిమబెంగాల్ ఆలోచిస్తే... రేపు భారత్ ఆలోచిస్తుంది' అనే పేరు ఉండేదని చెప్పుకొచ్చారు.

## భార్యను చంపిన రియల్టర్

**హైదరాబాద్, నీలగిరివార్త :** ఓ స్థిరాస్తి వ్యాపారి అనుమానంతో భార్యను తుపాకీతో కాల్చి చంపాడు. ఈ ఘటన హైదరాబాద్ మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మారుతీనగర్‌లో నివాసం ఉంటున్న అరుణ్‌కుమార్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. కొంత కాలంగా దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. మాట్లాడుకుందామని చెప్పి మరో వ్యక్తితో కలిసి తెల్లవారుజామున ఇంటికి వచ్చిన అరుణ్.. భార్య నిషారాణిపై కాల్పులు జరిపాడు. తీవ్రంగా గాయపడిన ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.కాల్పుల శబ్దం విన్న స్థానికులు.. పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించిన పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. మొదటి భార్యకు విడాకులిచ్చిన అరుణ్ కుమార్.. ఆమె సోదరిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. 3 నెలల క్రితం అంబర్‌పేటలో వాహన తనిఖీలు చేస్తుండగా.. అరుణ్‌కుమార్ తుపాకీతో పోలీసులకు చిక్కాడు. తుపాకీ సీజ్ చేయడంతో పాతబస్తీకి చెందిన స్నేహితుల ద్వారా మరో తుపాకీ కొనుగోలు చేసి దారుణానికి పాల్పడినట్టు పోలీసులు భావిస్తున్నారు.

## రేవంత్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదు

**బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ జోస్యం**

**భువనగిరి, నీలగిరివార్త :** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డికి ఘోర ఓటమి తప్పదని నిజామాబాద్ ఎంపీ, బీజేపీ నేత ధర్మపురి అర్వింద్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి చదువు రాదని ఆయన వ్యంగ్యంగా అన్నారు. బుధవారం భువనగిరిలో ఎంపీ ధర్మపురి అర్వింద్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్‌పై ఈ రాష్ట్రంలో కేసు ఉన్నట్లు ఎన్నికల సంఘానికి ఎలా తెలిసిందంటూ సందేహం వ్యక్తం చేశారు. ఇది రేవంత్ రెడ్డి కుట్రో, కాంగ్రెస్ పార్టీ కుట్రో వాళ్లే తెలుసుకోవాల్సి ఉందని బీజేపీ ఎంపీ అభిప్రాయపడ్డారు.

## 127 మంది సైబర్ నేరస్తుల అరెస్ట్

**హైదరాబాద్, నీలగిరివార్త :** 127 మంది సైబర్ నేరస్తులను అరెస్ట్ చేసినట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో బుధవారం వెల్లడించింది. సైబర్ మోసాలపై ఆపరేషన్ క్రాక్ డౌన్ 3.0లో భాగంగా ఈ నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపింది. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో రాష్ట్రవ్యాప్తంగా 127 మంది సైబర్ నేరస్తులను గుర్తించామని వివరించింది.వారిలో 57 మంది తెలంగాణకు చెందిన వారని.. మిగిలిన వారు ఇతర రాష్ట్రాలకు చెందిన వారని పేర్కొంది. 48 మంది నకిలీ గుర్తింపుతో ఈ మోసాలకు పాల్పడ్డారని తెలిపింది. 27 మంది ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్, 11 మంది డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లలో ఉన్నట్లుగా గుర్తించామని చెప్పింది. ఈ నిందితుల్లో 68 శాతం మంది పాత సైబర్ నేరస్తులేనని స్పష్టం చేసింది. ఈ నిందితుల వద్ద నుంచి కీలక డిజిటల్ ఆధారాలతోపాటు పలు పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు టీజీసీఎస్‌బీ పేర్కొంది. 24మంది నిందితులు పరారీలో ఉన్నారని వెల్లడించింది.

## వైద్య కళాశాలల్లో 433 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు

**భర్తీ ప్రక్రియను పూర్తి చేసిన మెడికల్ బోర్డు**

**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 433 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ పక్రియ పూర్తయింది. తుది మెరిట్ లిస్ట్‌తో పాటు.. ఈ పోస్టులకు ఎంపికైన వారి జాబితాను మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు బుధవారం విడుదల చేసింది. గత నెలలో ఒక్కో పోస్టుకు ముగ్గురు చొప్పున (1:3) అభ్యర్థులతో ప్రొవిజినల్ మెరిట్ జాబితా విడుదల చేసిన బోర్డు.. మే 22, 23 తేదీల్లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేపట్టి తాజాగా ఎంపికైన వారి జాబితాను ప్రకటించింది.త్వరలో నియామక పత్రాలు అందజేయనున్నారు.

## కో లివింగ్ హాస్టళ్లపై విచారణ చేయాలి

**ప్రభుత్వానికి విహెచ్ డిమాండ్**

**హైదరాబాద్, నీలగిరివార్త :** ప్రస్తుత సమాజంలో యువతీ యువకులు కలిసి ఉండే 'కో లివింగ్ హాస్టల్స్' సంస్కృతిపై సర్వత్రా చర్చ నడుస్తున్న వేళ.. ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ హాస్టల్స్ నిర్వహణ తీరు, అక్కడ అసలు ఏం జరుగుతోంది, యువత ఏ విధంగా ప్రభావితమవుతోంది అనే అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం నడుస్తున్న కో-లివింగ్ హాస్టల్స్‌లో అసలు ఏం జరుగుతుందో క్షుణ్ణంగా పరిశీలించాలి. హాస్టల్స్ పరిధిలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే సమాజంలో, మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. కో-లివింగ్ హాస్టల్స్‌లో అమ్మాయిల తప్పా? లేక అబ్బాయిల తప్పా? తెలుసుకోవాలి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలంటే కమిటీ ద్వారా సమగ్ర విచారణ జరిపించి, నివేదిక ఆధారంగా ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలి' అని అన్నారు.

## సుపరిపాలన అతిపెద్ద పరీక్ష : మోడీ

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** ప్రధాని నరేంద్ర మోదీ చరిత్ర సృష్టించారు. భారత్‌లో సుదీర్ఘకాలం ప్రధానిగా కొనసాగిన నేతగా ఆయన నిలిచారు. ఈసందర్భంగా తన 12 ఏళ్ల పాలనపై మోదీ ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్టు పెట్టారు. 'ప్రజా సేవ అనేది సుపరిపాలనకు అతిపెద్ద పరీక్ష. వినయం, అంకితభావం, కర్తవ్య దీక్షతో అవిశ్రాంతంగా పనిచేసే వ్యక్తి మాత్రమే ప్రజల విశ్వాసాన్ని పొందగలడు' అని మోదీ రాసుకొచ్చారు. ఇక, ప్రధానమంత్రిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అనేకమంది ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఎక్స్ వేదికగా పోస్టులు పెడుతున్నారు.

# దర్శక దిగ్గజం భారతీరాజా కన్నుమూత

- తమిళ చిత్రపరిశ్రమ దిగ్భ్రాంతి
- బిఆర్ఎస్ నేత కెటిఆర్ సంతాపం
- భౌతికకాయం వద్ద సిఎం విజయ్ నివాళి
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

**చెన్నై, నీలగిరివార్త :** తమిళ సినీ దిగ్గజం, 'దర్శక ఇమయం' భారతీరాజా కన్నుమూశారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం తుదిశ్వాస విడిచారు. నాలుగు దశాబ్దాలకు పైగా సాగిన తన సినీ ప్రస్థానంలో భారతీయ సినిమా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే అద్భుత చిత్రాలను అందించి, ప్రేక్షకులను అలరించిన ఆయన మృతి సినీ రంగానికి తీరని లోటును మిగిల్చింది. 1941 జూలై 17న తమిళనాడులోని తేని జిల్లా అల్లినగరంలో జన్మించిన భారతీరాజా, 1977లో విడుదలైన 16 వయతినిలే' చిత్రంతో దర్శకుడిగా అరంగేట్రం చేసి అప్పట్లోనే పెద్ద సంచలనం సృష్టించారు. అప్పటివరకు స్టూడియోలకే పరిమితమైన సినిమాలను అవుట్‌డోర్‌కు తీసుకొచ్చి, తమిళ సినిమాల్లో గ్రామీణ జీవన విధానాన్ని, సహజత్వాన్ని కళ్లకు కట్టినట్లు చూపించి ప్రత్యేక గుర్తింపు పొందారు. అందుకే ఆయనను అభిమానులు, పరిశ్రమ వర్గాలు ఎంతో గౌరవంగా 'దర్శక ఇమయం'



అని పిలుచుకుంటారు. ఆయన మృతికి సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు.

**సీఎం విజయ్ నివాళులు**

దిగ్గజ చలనచిత్ర దర్శకుడు భారతీరాజాకు సిఎం విజయ్ నివాళి అర్పించారు. భారతీరాజా నివాసానికి వెళ్లిన సిఎం ఆయన భౌతికకాయం వద్ద పుష్పాంజలి ఘటించారు.అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

**బిఆర్ఎస్ నేత కెటిఆర్ సంతాపం**

కోలీవుడ్ దర్శక దిగ్గజం భారతీరాజా మృతిపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం ఎంతో కలిచివేసిందని అన్నారు.

# పీసా చట్టం ఆదివాసీల స్వాభిమానానికి ప్రతీక

**వర్క్‌షాపు ప్రారంభించిన మంత్రి సీతక్క**

**హైదరాబాద్, నీలగిరివార్త :** పీసా చట్టం ఆదివాసీల స్వాభిమానానికి ప్రతీక అని మంత్రి సీతక్క అన్నారు. గ్రామసభలను బలోపేతం చేసి గిరిజన హక్కులను కాపాడాలన్నారు. గిరిజనుల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణకు పీసా చట్టం కీలకవని సీతక్క పేర్కొన్నారు. బుధవారం రాజేంద్రనగర్‌లో పీసా చట్టం అమలుపై రెండు రోజుల రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌ను మంత్రి ప్రారంభించి... ప్రసంగించారు. పీసా చట్టంపై అధికారులు, ప్రజాప్రతినిధులకు పూర్తి అవగాహన అవసరమని తెలిపారు. పీసా కేవలం చట్టం కాదని.. ఆదివాసీల స్వయం నిర్ణయాధికారానికి రక్షణ కవచమని వెల్లడించారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని.. గ్రామసభలే ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలని మంత్రి తెలిపారు. సహజ వనరులపై గ్రామసభల నిర్ణయాధికారాన్ని పీసా చట్టం కల్పించిందన్నారు. పీసా అమలులోని



సవాళ్లకు వర్క్‌షాప్ చర్చలు పరిష్కార మార్గాలు చూపాలని తెలిపారు. 'సర్పంచ్ సంవాద్' ద్వారా 4,500 మంది సర్పంచులు ఒకే వేదికపైకి వచ్చారన్నారు. సాంకేతికతతో గ్రామీణ పాలనను మరింత సమర్థవంతం చేస్తున్నామని తెలిపారు. పీసా అమలు పుస్తకాలకే పరిమితం కాకూడదని.. గ్రామస్థాయిలో ఫలితాలు కనిపించాలన్నారు. ఆదివాసీల స్వపరిపాలన స్ఫూర్తిని కార్యరూపంలోకి తీసుకురావాలని తెలిపారు. పీసా చట్టం అమలుకు గ్రామసభల నిర్ణయాలకు గౌరవం కల్పించాలన్నారు.

# కాంగ్రెస్ పాపాలను కడిగేస్తున్నాం

మొదటిపేజీ తరువాయి..

కార్యక్రమాలను ప్రజలు కూడా ఆమోదించారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. గతంలో 370 ఆర్టికల్ అంటేనే భయపడేవారు.. మేం రద్దు చేశాం. గతంలో ఉగ్రవాదం పేరు చెబితే భయపడేవారు. మేం వచ్చాక దాడులు చేశాం. దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించాం. 'వికసిత్ భారత్ 2047' దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. దేశంలో వస్తోన్న పెనుమార్పులను ప్రపంచం ఆసక్తిగా గమనిస్తోంది. పలు దేశాలు సమస్యల పరిష్కారం కోసం మన వైపు చూస్తున్నాయన్నారు. కాంగ్రెస్ తన వైఫల్యాలను హిందువులపై నెట్టిందని ధ్వజమెత్తారు. రూ.వేల కోట్ల కుంభకోణాలకు కాంగ్రెస్ పాల్పడిందని ఆగ్రహించారు. కాంగ్రెస్ పాలనలో వృద్ధిరేటు దారుణంగా ఉందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వ్యవస్థలు కుప్పకూలాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇనుప సంకెళ్ల నుంచి దేశాన్ని రక్షించామని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. అవినీతి రహితంగా ఎన్డీఏ పాలన సాగుతోందని స్పష్టం చేశారు. ప్రధానిగా సుదీర్ఘకాలం పనిచేసే అవకాశం దక్కడం తన అదృష్టమని తెలిపారు. ఇది తనకు అద్భుతమైన క్షణమని వ్యాఖ్యానించారు.తన జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశానని ప్రస్తావించారు. దేశ ప్రజలే తనకు దేవుళ్లు అని ఉద్ఘాటించారు. ఎన్డీఏలో ప్రతి పార్టీకి సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. తనను అభినందిస్తూ ఎన్డీఏ నేతలు తీర్మానం చేశారని పేర్కొన్నారు.

# బండకేసి కొడతారు

మొదటిపేజీ తరువాయి..

చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. నిన్న 2 గంటల వర్షానికే హైదరాబాద్ వరదమయమైందని చెప్పుకొచ్చారు. ఇదేనా మీ పదేళ్ల అభివృద్ధి? అని ప్రశ్నించారు. చెరువులు, నాలాలు కబ్జా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. బతుకమ్మ కుంట ఏమైనా ఎడ్ల సుధాకర్ తాత ఆస్తినా అని ప్రశ్నించారు. అంబర్‌పేటలో ఉన్న బతుకమ్మకుంటను ఎడ్ల సుధాకర్‌కు కేసీఆర్ రాసిచ్చారు.ఆనాటి నాయకులు ప్రభుత్వ భూముల్ని ఆక్రమించారు. అందుకే, హైడ్రాతో అక్రమ కట్టడాలను తొలగిస్తున్నాం. చెరువులను పునరుద్ధరిస్తున్నాం. లేక్ ఎకానమీ సృష్టించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. గ్లోబల్ సమ్మిట్ ద్వారా ప్రపంచదేశాలను ఇక్కడికి రప్పించాం. డిసెంబర్‌లోనూ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కబ్జాకోరులు బాధపడినా పర్వాలేదు.. తమ ప్రయత్నం ఆగదని తేల్చిచెప్పారు. కబ్జాకోరుల కోరలు పీకుతాం.. తోకలు కత్తిరిస్తామని హెచ్చరించారు. తెలంగాణకు 60 శాతం ఆదాయం హైదరాబాద్ నుంచే వస్తోందని వ్యాఖ్యానించారు. ప్రపంచానికి దిక్సూచిగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం నిలుస్తుందని పేర్కొన్నారు. టోక్యో, సింగపూర్‌తో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందని చెప్పుకొచ్చారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా ఫ్యూచర్ సిటీ అని ఉద్ఘాటించారు. ప్రపంచ దేశాలను ఫ్యూచర్ సిటీకి తీసుకొస్తున్నామని వివరించారు. ఫ్యూచర్ సిటీలో పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ కేవలం మన కోసం మాత్రమే కాదు.. మొత్తం ప్రపంచానికని అన్నారు. 150 రోజుల్లోనే ఈ కార్యాలయ నిర్మాణం పూర్తి చేశామన్నారు. వచ్చే ఎనిమిదేళ్లలో న్యూయార్క్, టోక్యో, సింగపూర్‌తో పోటీపడేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తామని చెప్పారు. 2034 నాటికి ట్రిలియన్ డాలర్ ఎకానమీకి ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. హైదరాబాద్ నగరాన్ని విస్తరించడం వల్లే ప్రపంచపటంలో ప్రత్యేక స్థానం లభించింది అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఫ్రెండ్లీ పోలీసింగ్ సాధారణ ప్రజలకు మాత్రమే

**రాష్ట్ర డిజిపి సివి ఆనంద్ స్పష్టీకరణ**

**ఆదిలాబాద్, నీలగిరివార్త :** తెలంగాణలో పోలీసింగ్ విధానంలో కీలక మార్పులకు సంకేతాలు ఇస్తూ డీజీపీ సీవీ ఆనంద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇకపై 'ఫ్రెండ్లీ పోలీసింగ్' అనే పేరుతో నేరస్తుల పట్ల సానుభూతి ఉండదని, ప్రజలను గౌరవిస్తాం.. కానీ రౌడీలు, గుండాలను ఏమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో మావోయిజం పూర్తిగా అంతమైందన్నారు. ఈ నేపథ్యంలో గ్రేహౌండ్స్ విభాగాన్ని పునర్వ్యవస్థీకరించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. గ్రేహౌండ్స్‌లో పనిచేస్తున్న సిబ్బందిని కొత్త విభాగాలకు బదిలీ చేస్తూ, వారి సేవలను ఇతర కీలక రంగాల్లో వినియోగించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రానికి గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా పెద్ద సవాల్‌గా మారిందని, వాటి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. భూపాలపల్లి, ఏటూరునాగారం, నర్సంపేట, ఆదిలాబాద్ తదితర అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు ఉందని ప్రస్తావించారు. గంజాయి సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందవని, రైతుబంధు కూడా నిలిపి వేస్తున్నామని డీజీపీ స్పష్టం చేశారు.అదేవిధంగా సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, సైబర్ క్రైమ్ ఇప్పుడు పోలీసు శాఖకు ప్రధాన సవాల్‌గా మారిందని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సైబర్ నేరాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

# 25 నుంచి సర్..

మొదటిపేజీ తరువాయి..

వెబ్‌సైట్‌ను సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. భారత ఎన్నికల కమిషన్ ఐటికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చే విధంగా తెచ్చిందని, దీంతో ఎస్ఐఆర్ పక్రియ మరింత సులభతరం చేసేందుకు ఇందులో వివిధ టూల్స్ను పొందుపరిచిందని, వీటిని ఉపయోగించడంపై మాస్టర్ ట్రైనర్లు, ఐటి సపోర్ట్ టీమ్ లు క్షేత్రస్థాయిలో డేటా ఆపరేటర్లకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఆన్ లైన్ ద్వారా ఓటర్లను ఎన్యుమరేషన్ చేసుకునేందకు సదుపాయం కల్పించినందునదీనిపై అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను సిఇఓ ఆదేశించారు. అనంతరం రాష్ట్ర శిక్షణ నోడల్ అధికారి బి. చెన్నయ్య, ఎస్ఐఆర్ పక్రియలోని వివిధ దశలను సవివరంగా వివరించారు.

# వచ్చే వేసవికల్లా 'మేడిగడ్డ'కు మెరుగులు!

మొదటిపేజీ తరువాయి..

చెప్పారు. వర్షాకాలం ముగిసిన వెంటనే నవంబర్ చివరి వారంలో లేదా డిసెంబర్ తొలి వారంలో పునరుద్ధరణ పనులు ప్రారంభిస్తామని, ఒకే పని సీజన్‌లో పనులు పూర్తి చేసి 2027 వేసవి నాటికి బ్యారేజీలను తిరిగి అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి స్పష్టం చేశారు. హైడ్రాలజికల్ అధ్యయనాలతో పాటు జియోటెక్నికల్ బోర్‌హోల్ పరిశోధనలు, ఇతర సాంకేతిక పరీక్షలను వేగవంతం చేశామని తెలిపారు. ప్రస్తుతం మూడు బ్యారేజీల్లో పరీక్షలు 90 శాతం వరకు పూర్తయ్యాయని, బోర్‌హోల్ మరియు జియోటెక్నికల్ పరిశోధనలు 80 శాతం వరకు పూర్తయ్యాయని చెప్పారు. జూన్ చివరి నాటికి అన్ని పరీక్షలు, పరిశోధనలు పూర్తవుతాయని వెల్లడించారు. భవిష్యత్తులో ఈ తరహా నష్టం పునరావృతం కాకుండా ఉండేందుకు 40 నుంచి 80 మీటర్ల లోతు వరకు బోర్‌హోల్స్ తవ్వి భూగర్భ పరిస్థితులపై సమగ్ర సమాచారం సేకరిస్తున్నామని చెప్పారు.కేంద్ర జల సంఘం, జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థల ఆమోదం వచ్చిన తర్వాతే పునరుద్ధరణ పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలకుల తప్పుడు నిర్ణయాలు, లోపభూయిష్ట విధానాలు, నిర్మాణ లోపాల కారణంగానే మెడిగడ్డతో పాటు ఇతర బ్యారేజీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.



2023 అక్టోబర్‌లో జరిగిన నష్టం గత ప్రభుత్వ హయాంలోనే జరిగింది. అనంతరం నిర్వహించిన విచారణల్లో జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ, న్యాయ కమిషన్ పలు నిర్మాణ, డిజైన్, నిర్వహణ లోపాలను గుర్తించాయని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.38వేల కోట్ల అంచనా వ్యయంతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును ప్రారంభించిందని గుర్తు చేశారు. 2014 నాటికే దాదాపు మూడోవంతు పనులు పూర్తయ్యాయని చెప్పారు. అదే ప్రాజెక్టును కొనసాగించి ఉంటే 2016-17 నాటికే పూర్తయి సుమారు 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని పేర్కొన్నారు. అయితే తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం రీ-డిజైన్ పేరుతో ప్రాజెక్టు అంచనాలను భారీగా పెంచిందని విమర్శించారు. ప్రాజెక్టు వ్యయం ప్రస్తుతం లక్ష కోట్ల రూపాయలు దాటిందని, కాగ్ అంచనాల ప్రకారం అది రూ.1.45 లక్షల కోట్ల వరకు చేరే అవకాశం ఉందని తెలిపారు.

# ఘనా పారిశ్రామికాభివృద్ధికి 'తెలంగాణ' మార్గనిర్దేశం

మొదటిపేజీ తరువాయి..

ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ఘనా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 24 అవర్ ఎకానమీ అండ్ యాక్సలేటెడ్ ఎక్స్‌పోర్ట్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం, ఫార్మా హబ్ ఏర్పాటు తదితర అంశాలను ఆగస్టస్ ఒబువాడుం టానో వివరించారు. ఘనా పారిశ్రామిక, ఆర్థిక పరివర్తనకు సహకరించాలని మంత్రి శ్రీధర్ బాబును విజ్ఞప్తి చేశారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ఆనతికాలంలోనే పారిశ్రామికరంగంలో తెలంగాణ అద్భుతమైన వృద్ధిని నమోదు చేసిందన్నారు. ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్, డిఫెన్స్, అడ్వాన్స్డ్ మ్యానుఫ్యాక్చరింగ్ తదితర రంగాల్లో అంతర్జాతీయ కేంద్రంగా ఎదిగిందన్నారు.



రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించేందుకు అమలు చేస్తున్న 'ఈజ్ ఆఫ్ డూయింగ్ పాలసీ'లను ఆయన వివరించారు. ఫార్మాస్యూటికల్ మ్యానుఫ్యాక్చరింగ్, రీసెర్చ్, వ్యాక్సీన్ల తయారీ, గ్లోబల్ సప్లై చైన్ నిర్వహణ, లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణకున్న అంతర్జాతీయ నైపుణ్యాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉన్నామని ఘనా ప్రతినిధులకు చెప్పారు. ఘనా పారిశ్రామిక, ఆర్థిక పరివర్తనలో తెలంగాణ ఒక నమ్మకైన భాగస్వామిగా ఉంటుందని భరోసానిచ్చారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# టీజీఎస్‌పీడీసీఎల్ ఏఏఈ మహబూబ్ అలీ అకాల మృతి

దేవరకొండ నీలగిరి వార్త




టీజీఎస్‌పీడీసీఎల్ విశ్రాంత ఏఏఈ దేవరకొండ ఇంజనీర్స్ ఫ్రాటర్నిటీ క్లబ్ క్రియాశీల సభ్యులు అయిన మహబూబ్ అలీ బుధవారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఆయన మృతి పట్ల దేవరకొండకు చెందిన పలువురు ప్రముఖులు, ఇంజనీర్లు తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు.మరణించిన ఏఏఈ గతంలో కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్‌లో పనిచేస్తున్న కాలంలోనే 1969 తెలంగాణ ఉద్యమంలో అత్యంత చురుకుగా పాల్గొన్నారు. ఉద్యమస్ఫూర్తితో పాటు ఆయనకు సమాజం పట్ల ఉన్న సేవా నిరతి అపారమైనది. దేవరకొండలో ముస్లిం సోదరుల ప్రార్థనల కొరకు ఈద్గా ఏర్పాటుకు ఆయన సొంత స్థలాన్ని విరాళంగా ఇచ్చి తన ఉదారత్వాన్ని చాటుకున్నారు.1995 నుండి దేవరకొండ ఇంజనీర్స్ ఫ్రాటర్నిటీ క్లబ్‌లో చురుకైన పాత్ర పోషించిన ఆయన, ప్రతి సమావేశంలోనూ, కార్యక్రమాలలోనూ మహాభారతంలోని శ్లోకాలను పఠిస్తూ అందరినీ ఆకట్టుకునేవారు. నిరంతరం కర్తవ్యనిష్ఠ, స్నేహశీలతతో మెలిగే ఆయన మరణం దేవరకొండ ప్రాంతానికి, ఇంజనీరింగ్ రంగానికి తీరని లోటు.?ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు స్థానిక ప్రముఖులు, మిత్రులు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# సీనియర్ డివిజనల్ మేనేజర్ కు సంధ్యారాణికి జన్మదిన శుభాకాంక్షలు

## శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన మలక్ పేట సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్

దేవరకొండ నీలగిరి వార్త

సీనియర్ డివిజనల్ మేనేజర్ హైదరాబాద్ డివిజన్ కె. సంధ్యారాణి జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం మలక్ పేట సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ జి. రమేష్ ఆమెను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు కె. సంధ్యారాణి కి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. డివిజన్ అభివృద్ధిలో ఆమె అందిస్తున్న నాయకత్వాన్ని, మార్గదర్శకత్వాన్ని ఈ సందర్భంగా కొనియాడారు. ఆమె ఆయురారోగ్యాలతో, మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ జి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ పట్టణంలో ఘనంగా 20వ వార్డు సభ

## పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో వార్డు సభ అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. ఈ సభకు ముఖ్య అతిథిగా దేవరకొండ పట్టణ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ హాజరయ్యారు.?ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. వార్డుల అభివృద్ధియే ధ్యేయంగా మున్సిపాలిటీ పనిచేస్తోందని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే ఈ వార్డు సభలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వార్డులోని మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం ఇతర ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి పాల్గొని, వార్డులో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రభుత్వ పథకాలు, మున్సిపల్ సేవలు ప్రజలందరికీ సకాలంలో అందేలా చూస్తామని ఆయన తెలిపారు.ఈ వార్డు సభలో మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, మున్సిపల్ అధికారులతో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్ ,పర్యావరణ పరిరక్షణ అధికారి శక్రు నాయక్,వెంకటేశ్వర్లు వార్డ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు ,డిపిఓ? వర్షిత, ఆర్ .పి మంజుల , విద్యుత్తు అధికారి రమేష్ రెడ్డి,స్థానిక అంగన్వాడీ టీచర్ సునంద, ఫారెస్ట్ ఆఫీసర్, ఆశ, వార్డు ప్రజలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కొండభీమనపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

## స్వగ్రామానికి సేవలందించడం అభినందనీయం

## ఎస్పీ శరత్ చంద్ర పవార్

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలంలోని కొండభీమనపల్లి గ్రామంలో ఎం.వి.ఆర్ ఫౌండేషన్ (మాజీ సర్పంచ్ ఎమ్.విద్యావతి వెంకట్ రెడ్డి దంపతులు) మరియు ఎన్నారై ఎమ్. తిరుపతమ్మ ఆర్థిక సౌజన్యంతో, లయన్స్ క్లబ్ మరియు శంకర్ నేత్రాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.
ఈ శిబిరానికి నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ముఖ్య అతిథిగా హాజరై, చికిత్స పొందిన బాధితులకు ఉచితంగా కళ్లజోళ్లను పంపిణీ చేశారు. పుట్టిన ఊరికి ఇలాంటి సేవలు అందించడం అభినందనీయమని ఆయన కొనియాడారు.

### శిబిరం ముఖ్యాంశాలు:

మొత్తం పరీక్షలు: 2,724 మందికి
ఆపరేషన్లు పూర్తి చేసుకున్న వారు: 161 మందికంటి సమస్యలు (కాటరాక్ట్): 121




మందిషుగర్ వ్యాధి సమస్యలు: 16 మంది ఇతర సమస్యలు: 76 మందిఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ వెంకట్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కే. శ్రీను,ఎన్నారై తిరుమలరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ప్రముఖ వక్త వర్ల కృష్ణ మోహన్ మరియు శంకర్ నేత్రాలయం కోఆర్డినేటర్ భానుప్రకాష్ వైద్య బృందం పాల్గొన్నారు. ఉచిత వైద్య సేవలు అందినందుకు గ్రామస్తులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# దేవరకొండలో ఘనంగా కరాటే బెల్ట్ ప్రదానోత్సవం

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలో జె.కె.ఎ ఇండియా షాటోకాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో బుధవారం కరాటే విద్యార్థులకు బెల్ట్ ప్రదానోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక వేదికపై ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ మరియు ఎగ్జామినర్ (హైదరాబాద్, తెలంగాణ) షిహాన్ ఆర్. సుదర్శన్ హాజరై, కరాటే క్రీడాకారుల ప్రతిభను పరిశీలించారు. కరాటేమాస్టర్ శ్రీను, ల పర్యవేక్షణలో కరాటే విద్యార్థులు తమకు కేటాయించిన విభాగాలలో అద్భుతమైన విన్యాసాలను ప్రదర్శించారు. విద్యార్థుల ప్రతిభను బట్టి వైట్ బెల్ట్, ఎల్లో బెల్ట్, ఆరెంజ్ బెల్ట్, గ్రీన్ బెల్ట్, బ్లూ బెల్ట్, పర్పుల్ బెల్ట్, రెడ్ బెల్ట్, బ్రౌన్ బెల్ట్ బ్లాక్ బెల్ట్‌లను ముఖ్య అతిథి దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకుడు రమేష్ నాయక్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, అతిథుల చేతుల మీదుగా ఘనంగా ప్రదానం చేశారు.

### ఆరోగ్యం, క్రమశిక్షణ, ఆత్మరక్షణే లక్ష్యం:

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో కరాటే అనేది కేవలం ఒక క్రీడ మాత్రమే కాదని, అది "ఆరోగ్యం - క్రమశిక్షణ - ఆత్మరక్షణ" కు ఎంతో అవసరమైన విద్య అని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుంచే కరాటే నేర్చుకోవడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలిపారు. బాలికలు, మహిళలు స్వయం రక్షణ కోసం కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని పిలుపునిచ్చారు.?దేవరకొండ ప్రాంతంలో



కరాటే రంగాన్ని ముందుకు తీసుకెళ్తూ, ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దుతున్న మాస్టర్ శ్రీను కృషిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు, ఆర్కే శివ ఫౌండేషన్ అధ్యక్షుడు పున్న రామకృష్ణ, (ఆర్కే) ఆర్కే సేవా ఫౌండేషన్ సభ్యులు విజయ్,అన్వర్, ముత్యాల రవి యాదవ్, ఎక్సైజ్ ఎస్ఐ నరసింహ, ఎస్సై రాజు, గుండాల వెంకట్ అజ్వాపురం మాజీ సర్పంచ్ రామకృష్ణ , ప్రేమ్ కుమార్, పిఈటి రామచంద్రం , డాన్స్ మాస్టర్ జగన్ చంద్రకళ కరాటే మాస్టర్ నాగరాజు, కరాటే అసోసియేషన్ ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలన పూర్తి:

## యాదాద్రిలో ఘనంగా విష్ణు సహస్రనామ హోమం

## పాల్గొన్న బీజేపీ తెలంగాణ ధార్మిక సెల్ జాయింట్ కన్వీనర్ వనం సుజాత

## దేశాభివృద్ధి, మోదీ ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక పూజలు

దేవరకొండ నీలగిరి వార్త

భారత ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ నేటికీ 12 సంవత్సరాల విజయవంతమైన పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా యాదాద్రిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. యాదాద్రిలోని శ్రీ రామదూత ఆశ్రమంలో, పూజ్య గురుదేవులు శ్రీ శివానంద స్వామి వారి పర్యవేక్షణలో జరుగుతున్న 'శ్రీ భగవద్గీత సాప్తాహం' కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రత్యేకంగా విష్ణు సహస్రనామ హోమం నిర్వహించారు.ఈ పవిత్ర హోమ క్రతువులో భారతీయ జనతా పార్టీ తెలంగాణ ధార్మిక సెల్ జాయింట్ కన్వీనర్ వనం సుజాత పాల్గొని, దైవచింతనతో ఆహుతులు సమర్పించారు.ఈ సందర్భంగా వనం సుజాత మాట్లాడుతూ భారతదేశానికి అత్యంత సుదీర్ఘకాలం పాటు నిరంతరాయంగా ప్రధానమంత్రిగా సేవలందిస్తూ శ్రీ నరేంద్ర మోదీ సరికొత్త చరిత్ర సృష్టించారని కొనియాడారు. భవిష్యత్తులో మోదీ మరిన్ని విజయాలు సాధించాలని, ఆ శ్రీమన్నారాయణుడి ఆశీస్సులతో వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. భారతదేశ కీర్తిపతాకాన్ని ప్రపంచ దేశాల ముందు మరింత ఎత్తులో నిలిపేందుకు భగవంతుడు వారికి అపారమైన శక్తిని ప్రసాదించాలని ఈ హోమం నిర్వహించినట్లు ఆమె తెలిపారు.మోదీ గారి 12 ఏళ్ల స్వర్ణ యుగ పాలన - ముఖ్యాంశాలు:మౌలిక వసతుల




కల్పన: వందే భారత్ రైళ్లు, నూతన పార్లమెంట్ భవనం, సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్, ప్రపంచ స్థాయి ఎక్స్‌ప్రెస్‌వేలు, మరియు విమానాశ్రయాల విస్తరణ ద్వారా దేశ రూపురేఖలు మారిపోయాయి.డిజిటల్ విప్లవం: యూపీఐ లావాదేవీల ద్వారా భారతదేశాన్ని ప్రపంచంలోనే డిజిటల్ చెల్లింపుల్లో అగ్రగామిగా నిలిపారు.అల్పాదాయ వర్గాల సంక్షేమం: ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛ భారత్, జన్ ధన్ యోజన, మరియు ఆయుష్మాన్ భారత్ వంటి విప్లవాత్మక పథకాలు కోట్లాది మంది సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపాయి.అంతర్జాతీయ ఖ్యాతి: ప్రపంచ వేదికపై భారతదేశ గౌరవం మునుపెన్నడూ లేనంతగా పెరిగింది. మోదీ అద్భుత అభివృద్ధి పాలనకు గాను అనేక అంతర్జాతీయ అత్యున్నత పురస్కారాలు లభించాయి.యాదాద్రిలో జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొని ప్రధాని మోదీ పేరిట ప్రత్యేక అర్చనలు చేశారు.

# కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి:

## ఈనెల 18న 'చలో హైదరాబాద్'ను విజయవంతం చేయండి

## ఆల్ ఇండియా బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా పిలుపు

## నల్గొండ జిల్లా నుండి భారీగా తరలనున్న కాంట్రాక్టర్లు

## జిల్లా అధ్యక్షుడు ఏ. శ్రీనివాస్ రెడ్డి

దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖల్లో నిలిచిపోయిన సివిల్ కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న నిర్వహించ తలపెట్టిన 'చలో హైదరాబాద్' మహాసభను విజయవంతం చేయాలని ఆల్ ఇండియా బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నల్గొండ జిల్లా అధ్యక్షుడు ఏ. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.హెచ్. ఖురేషి పిలుపునిచ్చారు.అసోసియేషన్ జాతీయ వైస్ ప్రెసిడెంట్ డి.వి.ఎన్. రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం నల్గొండలో వారు ఒక ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈనెల 18న హైదరాబాద్‌లో జరిగే ఈ మహాసభకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ శాఖల కాంట్రాక్టర్లు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ముఖ్యంగా నల్గొండ నియోజకవర్గం నుండి 500 మంది, దేవరకొండ డివిజన్ నుండి 50 మందికి పైగా కాంట్రాక్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

### బిల్లులు రాక కాంట్రాక్టర్ల ఆత్మహత్యలు -- తీవ్ర ఆవేదన

ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు.మూడేళ్లుగా అందని నిధులు: గత మూడు సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ శాఖల్లో రాత్రింబవళ్లు కష్టపడి, అప్పులు తెచ్చి పనులు పూర్తి చేసినా నేటికీ బిల్లులు చెల్లించకపోవడం దారుణమన్నారు.

### ఆర్థిక సంక్షోభం - ఆత్మహత్యలు:

సకాలంలో బిల్లులు రాక, తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక, పెట్టుబడులు మునిగిపోయి ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది చిన్న, మధ్యతరహా కాంట్రాక్టర్లు బలవన్మరణాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. మరికొందరు గుండెపోటుతో మరణించారని, కాంట్రాక్టర్ల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు.

### అయోమయంలో కాంట్రాక్టర్లు:

కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించి, బకాయిలు మంజూరు చేస్తుందని ఆశగా ఎదురుచూశామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు దాటుతున్నప్పటికీ పెండింగ్ బిల్లుల విడుదలలో ఎలాంటి పురోగతి లేకపోవడంతో కాంట్రాక్టర్లంతా తీవ్ర అయోమయంలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వానికి డిమాండ్లు:అన్ని ప్రభుత్వ శాఖలలో రోడ్లు మరియు భవనాల పంచాయతీ రాజ్, ఇరిగేషన్, మున్సిపల్ తదితర పెండింగ్ లో ఉన్న సివిల్ కాంట్రాక్టర్ల బిల్లులను ఒకే విడతలో విడుదల చేయాలి.పెండింగ్ బిల్లుల



ఆలస్యం వల్ల కాంట్రాక్టర్లపై పడుతున్న వడ్డీ భారాన్ని తగ్గించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.భవిష్యత్తులో పనులు పూర్తయిన నిర్ణీత గడువులోనే బిల్లులు చెల్లించేలా శాశ్వత జీవో తీసుకురావాలి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కాంట్రాక్టర్ల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, తక్షణమే బడ్జెట్ కేటాయించి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం ఈనెల 18న హైదరాబాద్‌లో నిర్వహించే నిరసన మహాసభకు కాంట్రాక్టర్లు, సబ్-కాంట్రాక్టర్లు అందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# డ్రగ్స్ మహమ్మారిని అంత మన్నించడమే లక్ష్యంగా పోలీసు వినూత్న కార్యక్రమం

## మాదకద్రవ్యాల అనర్థాల పట్ల అవగాహన కోసం పోలీసు వినూత్న కార్యక్రమం

## డ్రగ్స్ నిర్మూలనకై అవగాహన కల్పిస్తూ మొక్కలు నాటిన మద్దిరాల పోలీస్

**మద్దిరాల నీలగిరి వార్త జూన్ 11**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో మాదకద్రవ్యాల అనర్థాల పట్ల అవగాహన కోసం పోలీస్ వినూత్న కార్యక్రమం నిర్వహించడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో బుధవారం సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల ( డ్రగ్స్) మహమ్మారిని అంతమొందించడమే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ ఈగల్ టీం నేతృత్వంలో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా వినూత్న ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు సంకేతంగా జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ( పి హెచ్ సి ఎస్) ఆవరణలో సూర్యాపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా మొక్కలు నాటారు దీనిలో భాగంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు మద్దిరాల మండలంలో ఉన్న హెల్త్ సెంటర్ స్థానిక ప్రభుత్వ వైద్యులు రెవెన్యూ పంచాయతీ రాజ్ మరియు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి పోలీస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడం జరిగిందని ఎస్ ఐ అన్నారు ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువతను ప్రజలను డ్రగ్స్ భూతం పట్టిపీడిస్తోందని మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించాల్సిన బాధ్యత కేవలం పోలీసు శాఖపైనే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరి పైన ఉందని గుర్తు చేశారు ప్రజల్లో ముఖ్యంగా యువతలో విస్తృత అవగాహన కల్పించేందుకే ఈ ప్రత్యేక మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామని మొక్కలు ఎలాగైతే జీవాన్ని ఇస్తాయో డ్రగ్స్ కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడం కూడా అంతే ముఖ్యం అని చాటి చెప్పడమే మా సంకల్పం అన్నారు మొక్కలు నాటే ఈ వినూత్న కార్యక్రమం ద్వారా డ్రగ్స్ నిర్మూలనకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు అధికారులు కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తబిత ఏ ఓ అనూష అనూష రూహి హెల్త్ సెంటర్ డాక్టర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలి

## తెలంగాణ బి.సి.సంక్షేమసంఘం సూర్యాపేట జిల్లాప్రధానకార్యదర్శి తోకల సైదులు ముదిరాజ్

**మునగాలప్రతినిధి నీలగిరివార్త: జూన్ 10**



రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు వసూలు చేస్తున్న అధిక ఫీజులకు అడ్డుకట్ట వేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల సైదులు ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని అనేక ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఫీజుల భారం మోపుతూ వారిని ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య అనేది వ్యాపారం కాదని, ప్రతి విద్యార్థికి అందుబాటులో ఉండే ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫీజు నియంత్రణ కమిటీ సూచనలను కచ్చితంగా అమలు చేయాలని, ప్రతి ప్రైవేట్ పాఠశాల మరియు కళాశాల తమ ఫీజు వివరాలను పారదర్శకంగా ప్రకటించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యా హక్కును పరిరక్షించేందుకు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# నడిగూడెంలో చెరువు పూడికతీత పనులు ప్రారంభం

**నడిగూడెం నీలగిరి వార్త ప్రతినిధి :**

నడిగూడెం మండల కేంద్రంలోని చౌదరి చెరువు నందు ఉపాధి కూలీల ద్వారా చేపట్టిన చెరువు పూడిక తీత పనులను బుధవారం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెరువు పూడికతీత పనులను ఉపాధి కూలీలందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఉపాధి కూలీలందరికీ వంద రోజులు పని దినాలు కల్పించే విధంగా పనులను గుర్తించాలని ఫీల్డ్ అసిస్టెంట్ పద్మకు సూచించారు. మట్టి అవసరమైన రైతులు తమ వ్యవసాయ భూములకు తోలుకోవాలని సూచించారు. ఉపాధి కూలీలు పనులు చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.



# రైతులు సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

**నడిగూడెం నీలగిరి వార్త ప్రతినిధి :**

ప్రభుత్వ సబ్సిడీపై అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ అధికారులు సబ్సిడీపై అందిస్తున్న జిలుగు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం కొరకు సబ్సిడీపై విత్తనాలు అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం 50% సబ్సిడీ పోను 30 కేజీల జీలుగు విత్తనాల బ్యాగ్ ధర 2450 రూపాయలు అని, జీలుగు విత్తనాలు కావాల్సిన రైతులు భూమి జిరాక్స్ పత్రంతోపాటు, ఆధార్ కార్డు తీసుకొని రావాలని సూచించారు. 30 కేజీల జీలుగు విత్తనాలు రెండున్నర ఎకరాలకు చల్లుకోవచ్చు అని తెలిపారు. రైతులు జిలుగులు వేయడం వల్ల నత్రజని వాడకం తగ్గుతుందని, రసాయన మందుల పిచికారి వాడకం కూడా తగ్గుతుందని తెలిపారు. పచ్చి రొట్టె భూమిలో కలియ దున్నడం వల్ల భూమిలోని పోషకాలు మెరుగుపడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో మాల్సూర్, సీఈఓ కిరణ్, ఏఈఓ వెంకటరెడ్డి, ఉపేందర్, రైతులు ఎలక సంజీవరెడ్డి, మెడిసిన మెట్ల రాజశేఖర్, చిమట వీరబాబు, నక్క రమేష్, తదితరులు పాల్గొన్నారు



# అయ్యప్ప సేవా ట్రస్ట్ నూతన కార్యవర్గం ఎన్నిక

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయ సేవా ట్రస్ట్ నూతన కార్యవర్గం ఈరోజు సేవ సదన్ భవనంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా నక్క వెంకటేష్ యాదవ్ ,కార్యదర్శిగా చిలువేరు శ్రీనివాసులు (డిష్), కోశాధికారిగా తాడూరు సత్యం ను ఏకగ్రీవంగా ట్రస్ట్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారులుగా వనం చంద్రమౌళి రిటైర్డ్ టీచర్ గుద్దేటి జంగయ్య రిటైర్డ్ టీచర్ గా రఘు రాములు రిటైర్డ్ వార్డెన్ ఎన్నికలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవ అధ్యక్షులు గురుస్వామి చిలువేరు చంద్రమౌళి మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు నాగేశ్వరరావు, గురు స్వామి సోమ నరేందర్ బుడిగే రవీందర్ గౌడ్, చేదేళ్ల వెంకటేశ్వర్లు, రాచమల్ల వెంకటేశ్వర్లు, గార్లపాటి ఎల్లయ్య గుడి దేవుని మురళి గౌడ్, వాసా వెంకటేశ్వర్లు , గార్లపాటి దామోదర్, పగిడిమర్రి రఘురాములు, కర్నాటి జనార్ధన్ ,నీలా సంజీవ్ కుమార్ మాదిరెడ్డి సంధ్యారెడ్డి ,సంగిశెట్టి జోష్ణ, తదితరులు పాల్గొన్నారు



# అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు ఎస్ ఐ వీరన్న

**మద్దిరాల నీలగిరి వార్త జూన్ 11**



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకోవడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో బుధవారం ముకుందపురం గ్రామానికి చెందిన కోరిపల్లి సురేష్ రెడ్డి తన సొంత ట్రాక్టర్ ద్వారా ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా పాలేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న సమయంలో మద్దిరాల వద్ద పట్టుకొని కేసు నమోదు చేయడమైనది అక్రమంగా ఇసుక రవాణా తవ్వకాలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతున్నారు ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారి మీద చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ ఐ వీరన్న హెచ్చరించారు.

# కౌన్సిలర్ అజయ్ చంద్ర ఆధ్వర్యంలో ఘనంగా 8వ వార్డు సభ

ముందుకొచ్చే వర్షాకాలంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కౌన్సిలర్ అజయ్ చంద్ర

వార్డు సమస్యలు, అభివృద్ధి పనులపై ప్రజలతో విస్తృత చర్చ

హాజరైన మున్సిపల్ అధికారులు, వార్డు ప్రముఖులు


**దేవరకొండ నీలగిరి వార్త**

8వ వార్డ్ లో కౌన్సిలర్ కేతావత్ అజయ్ చంద్ర ఆధ్వర్యంలో వార్డ్ సభ ఘనంగా నిర్వహించటం జరిగినది. సభలో వార్డ్ ప్రజలు పాల్గొని వారి సమస్యలు అభివృధి పనుల గురించి అని మాట్లాడుకోవటం జరిగినది. ఈ సభలో కౌన్సిలర్ అజయ్ చంద్ర ముందు వచ్చే వర్షాకాలం లో ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎలాంటి బాధ్యతలు వహించాలని, తడి చేత పొడి చేతను ఎలా సేకరించి మున్సిపల్ ఆటో కి అందించాలని అలాగే వర్షపు నీటి సంరక్షణ, కలువల శుభ్రత, వర్షపునీటి సంసిధత, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, సీసీ రోడ్స్- స్ట్రీట్ లైట్స్ మొకల పెంపకం - పర్యావరణ పరిరక్షణ గురించి వివరించారు, ఏఈ రాజు కొని సూచనలు వార్డ్ ప్రజలకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రాజు , కో-ఆప్షన్ మెంబర్ భాగ్యలక్ష్మి శ్రీనివాస్ , వార్డ్ ఆఫీసర్ పద్మ , ఆర్.పి మనమ్మ , లైన్మ్యాన్ ఠాగూర్ మరియు వార్డ్ లోని ముఖ్యులు పెద్దలు పాల్గొనారు.




# తెలంగాణ ధార్మిక సెల్ జాయింట్ కన్వీనర్ గా వనం సుజాత

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ పట్టణానికి చెందిన వనం సుజాతను తెలంగాణ ధార్మిక సెల్ జాయింట్ కన్వీనర్ గా రాష్ట్ర కన్వీనర్ అన్నవాజుల సూర్య ప్రకాష్ ఏకగ్రీవంగా నియామకం చేసినట్లు తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ధార్మిక ధర్మ సాంస్కృతి సాంప్రదాయాలపై ధార్మిక సెల్ పనిచేస్తుందని తెలిపారు. వనం సుజాత ఆధ్యాత్మికమైన బోధన యాగాలు యజ్ఞాలతోపాటు ధర్మం పట్ల ఆమె చేస్తున్నటువంటి ప్రచార కార్యక్రమాలను గుర్తించి ధార్మిక సెల్ లో చోటు కల్పించినట్లు తెలిపారు .ఈ సందర్భంగా వనం సుజాత మాట్లాడుతూ తనకు తెలంగాణ ధార్మిక సెల్ జాయింట్ కన్వీనర్ గా నియామకం చేసిన రాష్ట్ర కన్వీనర్ అన్న వాజుల సూర్య ప్రకాష్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ తనపై నమ్మకంతో ఉంచిన బాధ్యతను స్వీకరిస్తూ ధర్మ ప్రచారం కోసం పని చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె నియామకం పట్ల పట్టణానికి చెందిన వనం జగదీశ్వర్, వడ్డేపల్లి గోపాల్ గీతాలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# శాంతిగూడెం లో సంపూర్ణ మద్యపాన నిషేధం

## ఏకగ్రీవంగా గ్రామ సభలో తీర్మానం

## నిభందనలు అతిక్రమిస్తే జరిమానా

## ప్రజల ఆరోగ్యం దృష్ట్యా నిర్ణయం

**డిండి దేవరకొండ నీలగిరి వార్త**

నల్లగొండ జిల్లా డిండి మండలంలోని శాంతిగూడెం గ్రామ పంచాయతీలో బుధవారం నిర్వహించిన గ్రామ సభ గ్రామ సర్పంచ్ చింతలపూడి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం గ్రామంలో పూర్తి స్థాయిలో సంపూర్ణ మద్యపాన నిషేదానికి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. గ్రామంలో బెల్ట్ షాప్ లతోపాటు నాటుసారా, గూడంబా తయారీకి స్వస్తి పలకాలని నిర్ణంచారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం,గ్రామ ప్రజల నిర్ణయం మేరకు తీర్మానించడంతో గ్రామంలో ఎవరు మద్యం అమ్మినా 10,000/-జరిమానా విధించునున్నట్లు తీర్మానించారు. ఈ మేరకు ఈనెల 15 నుండి సంపూర్ణ మద్యపాన నిషేధం శాంతిగూడెం గ్రామంలో అమలుకానుంది.

ఈ సందర్భంగా సర్పంచ్ చింతలపూడి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజాభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చింతలపూడి భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనయ్య, పంచాయతీ కార్యదర్శి వేణు,ఉప సర్పంచ్ వెంకటరమణమ్మ పిచ్చయ్య,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు,ఆయా శాఖల గ్రామ అధికారులు పాల్గొన్నారు.



## షాద్నగర్ ప్రముఖుల యాదాద్రి పర్యటన


నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్

జూన్ 10:షాద్నగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. ఫరూక్నగర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎల్కుర్తి నారాయణ సామాజిక కార్యకర్త నీల రవీందర్, ఫారుక్ నగర్ మండల్ఆర్య వైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు హనుమారీ మురళీధర్, రంగారెడ్డి జిల్లా మెంబర్షిప్ కమిటీ చైర్మన్ మల్లిపెద్ది శ్రీనివాస్, ఫరూక్ నగర్ మండల్ కోశాధికారి గజవాడ యశ్వంత్ రాజ్ తదితరులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ?లక్ష్మీనరసింహస్వామి ఆలయ చరిత్ర: యాదమహర్షి ఘోర తపస్సుకు మెచ్చి శ్రీమహావిష్ణువు నరసింహ అవతారంలో ఇక్కడ స్వయంభూవుడిగా వెలిశారు. ఆయన పేరు మీదుగానే దీనికి 'యాదగిరి' అని పేరు వచ్చింది.పంచ నారసింహ రూపాలు: ఈ దివ్య క్షేత్రంలో స్వామివారు ఒకే గుహలో జ్వాలా, గండభేరుండ, యోగానంద, ఉగ్ర, మరియు లక్ష్మీ నరసింహస్వామిగా ఐదు రూపాల్లో దర్శనమిస్తారు.?యాదాద్రి వైభవం: తెలంగాణ ప్రభుత్వం ఈ ఆలయాన్ని పూర్తిగా కృష్ణశిలలతో (నల్లరాతితో) అత్యంత అద్భుతమైన శిల్పకళతో పునర్నిర్మించింది.?నమ్మకం: ఇక్కడి స్వామివారిని దర్శించుకుంటే దీర్ఘకాలిక రోగాలు, గ్రహదోషాలు, మానసిక బాధలు తొలగిపోయి సకల శుభాలు కలుగుతాయని భక్తుల బలమైన నమ్మకం.



## భలోపేత భారతదేశ నిర్మాణమే పరివార్ సంస్థల లక్ష్యం -- నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి





నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్

యాదాద్రి--భువనగిరి జిల్లా పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ్ శిబిరంలో "పరివార్ సంస్థలు మరియు భావజాలం" అనే అంశంపై నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దేశం ఫస్ట్" అనే భావనతో భలోపేతమైన, పరమ వైభవ భారతదేశ నిర్మాణమే పరివార్ సంస్థల లక్ష్యమని తెలిపారు. జాతీయవాద సిద్ధాంతంతో పనిచేస్తున్న వివిధ సంస్థలు తమ తమ రంగాలలో స్వతంత్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నప్పటికీ, దేశహితం కోసం అవసరమైనప్పుడు సమన్వయంతో కలిసి పనిచేయడం వాటి ప్రత్యేకత అని పేర్కొన్నారు. విద్యా రంగంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, కార్మిక రంగంలో భారతీయ మజ్దూర్ సంఘ్ (దీమీా), రైతు రంగంలో భారతీయ కిసాన్ సంఘ్, ధార్మిక మరియు సాంస్కృతిక రంగంలో విశ్వ హిందూ పరిషత్, సేవా కార్యక్రమాల నిర్వహణలో సేవా భారతి, మహిళల్లో జాతీయ భావనను పెంపొందించడంలో రాష్ట్ర సేవికా సమితి వంటి సంస్థలు విశేష కృషి చేస్తున్నాయని తెలిపారు. ఈ సంస్థలన్నీ దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ జాతీయ భావన, క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.

హిందూత్వం అనేది ఒక మతం కాదని, అది భారతీయ జీవన విధానం అని పేర్కొన్నారు. "వసుధైవ కుటుంబకం" అనే భారతీయ తాత్విక భావననే తమ అంతిమ లక్ష్యమని, ఈ దేశంలో నివసించే వారందరూ సమానమే అనే భావనను సమాజంలో బలపరచడమే పరివార్ సంస్థల ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. భాష, ప్రాంతం, కులం, మతం అనే భేదాలకు అతీతంగా సమాజాన్ని ఏకం చేసి, దేశాభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలనే భావనను ఈ సంస్థలు ప్రచారం చేస్తున్నాయని చెప్పారు.సంఘ్ పరివార్కు చెందిన వివిధ సంస్థలు సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొని దేశ నిర్మాణంలో విశేష కృషి చేస్తున్నాయని, భారతదేశాన్ని పరమ వైభవ స్థితికి చేర్చే లక్ష్య సాధన కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.యాదాద్రి--భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఈ పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ్ శిబిరాన్ని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ప్రారంభించగా, ముగింపు కార్యక్రమానికి ధర్మపురి అరవింద్ హాజరుకానున్నారు. శిబిరంలో జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ పైఅభివృద్ధి నిరోధకుల వ్యాఖ్యలకు ఖండన..

### కాంగ్రెస్ పార్టీ నేత డి ఎస్ ఆర్ కె ప్రసాద్..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..



శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధే ప్రధాన ఎజెండా గా, ప్రజల కోసం, ప్రజల పక్షాన, ఎండ అనక, వాన అనక, కష్ట పడుతున్న శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రియతమ శాసనసభ్యులు అరెకపూడి గాంధీ . ఈ నియోజకవర్గాన్ని గత 12 సంవత్సరాలుగా అభివృద్ధే ధ్యేయంగా లక్ష్యం గా పని చేస్తున్న మహోన్నత లక్ష్యం కలిగిన నాయకుడు. అందుకే ఆయనకు ఏ ఎలక్షన్ లో అయినా ప్రజలు ఆయన వైపు ఉంటున్నారు. ఈ మధ్య కొద్ది మంది ఆయన అంటె నచ్చని లేక గిట్టని, లేక అభివృద్ధి నిరోధకులు, కు విమర్శలు చేయడం తప్ప, ప్రజలు ఎల్లవేళలా ఆయనకు నీరాజనాలు పలుకుతున్నారు. 8 వ తేదీన ముఖ్యమంత్రి పాల్గొన్న మియాపూర్ లో జరిగిన సభ జయప్రదం కావడం చూసిన తర్వాత అతి కొద్ది మంది, వారి వారి రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థకం గా మారిందని గ్రహించి ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలు చేయడం సోషల్ మీడియాలో చూసేము. ముఖ్యంగా విమర్శలకు తావు లేకుండా పని పట్ల నిబద్ధత కలిగిన నాయకుడిని ప్రజలు ఎప్పుడూ ఆశీర్వదిస్తారు. ఇలాంటి చౌకబారు రాజకీయాలు చేయడం వల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం ఉండదు. అభివృద్ధిని ఆకాంక్షించే వారు ఇలాంటి వ్యాఖ్యలు చేయరు శాసనసభ్యులు అరెకపూడి గాంధీ పదే పదే ఒకటే చెపుతారు, రాజకీయాలు అయిదు సంవత్సరాలలో ఆఖరి రెండు నెలలు చేసుకుందాము, మిగిలిన 58 నెలలు ప్రజలకు పార్టీలకతీతంగా ప్రజా సేవ, నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేద్దాము అని. అయినా కొద్దిమంది స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం, వారి రాజకీయ స్వప్రయోజనాల కోసమే విమర్శలు చేయడం సిగ్గుచేటు. ఇకనైనా పద్ధతి మార్చుకుని మాట్లాడాలి, మీ స్థాయి ని మరచి విమర్శలు చేస్తే రానున్న రోజుల్లో ప్రజలు గుణపాఠం చెబుతారని శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ హెచ్చరించారు. మా నాయకుడికి ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉందని, ఇంకొక సారి అలాంటి వ్యక్తి పట్ల అనాలోచిత వ్యాఖ్యలు చేస్తే జరిగే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన మీ పార్టీ అధినాయకుడికి ప్రజలు ఎలాంటి గుణపాఠం చెప్పేరో మీరు మర్చి పోవద్దు అని హితవు పలికారు.

## జనప్రియ నగర్ ఫేజ్-1ను సందర్శించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త .

. బుధవారం జనప్రియ నగర్ ఫేజ్ 1ను సందర్శించిన బాలింగ్ గౌతమ్ గౌడ్ ఈ సందర్భంగా కాలనీవాసులతో కలిసి పరిసరాలను పరిశీలించి, వర్షపు నీటి వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఓపెన్ జిమ్‌ను కూడా సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు.ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా నేను ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాను. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయండి. వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తాను అని బాలింగ్ గౌతమ్ గౌడ్ హామీ ఇచ్చారు.కాలనీవాసులు తమ సమస్యలను స్వయంగా వచ్చి తెలుసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



## మద్యపాన నిషేధానికి ఎక్సైజ్, పోలీస్ శాఖల సహకారం కోరిన ధన్నారం వాసులు





### 2వ వార్డులో బెల్ట్ షాపులు బంద్ చేసిన నేపథ్యం

### డీఎస్పీ అంజయ్య, ఎక్సైజ్ సీఐ, టౌన్ సీఐ రఘుకుమార్‌కు వినతిపత్రాలు అందజేత

నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ మున్సిపాలిటీ 2వ వార్డు ధన్నారం గ్రామంలో గ్రామస్తుల ఐక్యతతో బెల్ట్ షాపులు పూర్తిగా బంద్ చేసిన విషయం తెలిసిందే. ఈ మద్యపాన నిషేధ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు గ్రామస్తులు బుధవారం వికారాబాద్ ఎక్సైజ్ కార్యాలయంతో పాటు పోలీస్ ఉన్నతాధికారులను కలిసి వినతి పత్రాలు అందజేశారు.

గ్రామంలోని, యువకులతో కూడిన బృందం ముందుగా ఎక్సైజ్ సీఐని కలిసి "మా గ్రామంలో మేమంతా కలిసి మద్యం, బెల్ట్ షాపులను నిషేధించుకున్నాం. మా ఈ నిర్ణయానికి మీ శాఖ పూర్తి సహకారం అందించాలి. దయచేసి మా గ్రామంలో నిత్యం ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి. చాటు మాటుగా మద్యం అమ్మినా, తాగినా కఠిన చర్యలు తీసుకోవాలి" అని వినతిపత్రంలో కోరారు.గ్రామస్తుల విన్నపం: "మా పిల్లల భవిష్యత్తు కోసం మేము ఈ నిర్ణయం తీసుకున్నాం. ఎక్సైజ్, పోలీస్ శాఖల అండ లేకపోతే మళ్లీ బెల్ట్ షాపులు పుట్టుకొచ్చే ప్రమాదం ఉంది. అందుకే మీరు మాకు తోడుగా నిలవాలి. వారానికి ఒకసారైనా మా ఊరిలో తనిఖీలు చేసి, చట్టవ్యతిరేకంగా మద్యం అమ్మే వారిపై ఉక్కుపాదం మోపాలి" అని గ్రామ పెద్దలు అధికారులను కోరారు.అనంతరం గ్రామస్తులు లివికారాబాద్ డీఎస్పీ అంజయ్య ను , టౌన్ సీఐ రఘుకుమార్ ను లి కలిసి సైతం వినతిపత్రం అందజేశారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు, మద్యపాన నిషేధం పక్కాగా అమలుకు పోలీస్ శాఖ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.నిపై స్పందించిన ఎక్సైజ్ అధికారులు, డీఎస్పీ అంజయ్య, సీఐ రఘుకుమార్ గ్రామస్తుల నిర్ణయాన్ని అభినందించారు. "మీ ఊరిలో మద్యపాన నిషేధం కోసం మీరు చూపిస్తున్న చొరవ చాలా గొప్పది. మీకు మా శాఖల నుండి పూర్తి సహకారం ఉంటుంది. వారంలో రెండు సార్లు మీ గ్రామంలో ఎక్సైజ్, పోలీస్ సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తాం, సమాచారం ఇస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు. కళాజాత ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తామని, హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో. గ్రామ ప్రజలు., జంగయ్య, డి ఆనంద్, అమర్, రాకేష్, శ్రీకాంత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం టీ.జీ. ఎస్పీ.డీ.సీ.ఎల్ సి.ఎం.డిని కలిసిన తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..



తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ కార్యనిర్వాహక సభ్యులు 10-6-2026 న టీ.జీ.ఎస్పీ.డీ.సీ.ఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జితేష్ వి పటేల్ ని కలిసి బిల్డర్స్ విద్యుత్ సంస్థ కొత్తగా తీసుకొచ్చిన సంస్కరణ ల వల్ల బిల్డర్స్ ఎదుర్కొంటున్న పలు రకాల ఇబ్బందులను చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు . ముఖ్యంగా కొత్తగా చేసిన సంస్కరణ వల్ల బిల్డర్లు బిల్డింగ్ కంప్లీట్ అయిన తర్వాత కూడా ట్రాన్స్ఫార్మర్లు, మీటర్లు పొందడంలో స్టోర్స్ లో ఎదుర్కొంటున్న సమస్యలను అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టం ద్వారా ఎదుర్కొంటున్న సమస్యలను మరియు బిల్డింగ్ పూర్తయిన తర్వాత కమర్షియల్ మీటర్స్ ని డొమెస్టిక్ కింద మార్చడంలో ఎదురవుతున్న ఇబ్బందులను వారి దృష్టికి తీసుకుని వచ్చారు. ఇదివరకు లాగా బిల్డర్స్ డిపార్ట్మెంట్ కి 10% ఎస్టిమేటెడ్ వేల్యూ చెల్లిస్తూ ప్రైవేటుగా ట్రాన్స్ఫార్మర్స్, పోల్స్ అండ్ కండక్టర్స్ టైం ప్రకారం ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని కల్పించాలని కోరారు. అదేవిధంగా 25 కేవీఏ 60 కేవీఏ 90 కేవీఏ అండ్ 125 కేవీఏ లను పబ్లిక్ ట్రాన్స్ఫార్మర్ ద్వారా కాకుండా డి టి ఆర్ ద్వారానే అనుమతించాలని కోరారు. అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టం ద్వారా కాకుండా ఓవర్ హెడ్ లైన్స్ ద్వారా డి టి ఆర్స్ ని అనుమతించాలని కోరారు. తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ సభ్యులు తెలియపరిచిన విషయాల పై కూలంకషంగా చర్చించిన సీఎం డి జితేష్ వి పటేల్ త్వరలోనే బిల్డర్స్ ఎదుర్కొంటున్న సమస్య లకు పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు.ప్రభాకర్ రావు కార్యనిర్వాహక సభ్యులు జక్కా వెంకటరెడ్డి, జె. విద్యాసాగర్, బి.గోపాల్, కే.రాజారెడ్డి, , పి.బి.ఎస్.విశ్వనాథం, వి. శ్రీనివాసరావు, ఆకుల సత్యనారాయణ,మధు, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదాకొనసాగించాలి కెవిపిఎస్

## జస్టిస్ బాలకృష్ణన్ జాతీయ కమిషన్ చైర్మన్ గారికి నివేదిక అందజేసిన కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ

**నీలగిరి వార్త 10ఎమ్మిగనూరు**

కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో దళిత క్రైస్తవుల సమస్యలపై రూపొందించిన నివేదికను ఢిల్లీలో జస్టిస్ బాలకృష్ణ జాతీయ కమిషన్ కు నివేదిక అందజేసినట్లు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్ దేవసాయశీ గారు తెలిపారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజున ఎమ్మిగనూరు కెవిపిఎస్ తాలూకా కార్యాలయం నందు బాలకృష్ణ గారికి అందజేసిన నివేదిక ప్రతులను విడుదల చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవ సహాయం గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి దళిత క్రైస్తవుల జీవన పరిస్థితులను వారు అనుభవిస్తున్న వివక్షను వారు ఎదుర్కొంటున్నటువంటి అంటరానితనాన్ని అధ్యయనం చేసి నివేదికలో 18 అధ్యాయాలుగా రూపొందించి దళిత క్రైస్తవుల్ని ఎస్సి హోదాతో కొనసాగించడానికి గల కారణాలను నివేదికలో పొందుపరిచినట్లు తెలిపారు. అనంతరం కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ తిమ్మన్న మాట్లాడుతూ

దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో కొనసాగించాలనిరాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15, 25 లను పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. దళితుల మత స్వేచ్ఛను హరిస్తున్న 1950 రాష్ట్రపతి ఉత్తర విలువ వెంటనే రద్దు చేయాలని భారతదేశంలో దళిత క్రైస్తవుల సామాజిక ఆర్థిక రాజకీయ మరియు మానవ హక్కుల పరిస్థితిని రాజ్యాంగ న్యాయపరమైన దృక్కోణాల నుండి విశ్లేషించి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పన అవసరాన్ని సమగ్రంగా ప్రతిపాదించాలని యొక్క ఉద్దేశమని వారు అన్నారు మతం మారడం తర్వాత దళితుల సామాజిక స్థితి మారుతుందా అంటే లేదు కులవివక్ష ఇప్పటికే కొనసాగుతుందా అంటే వాస్తవమే అని కులవ్యక్ష ఇప్పటికి కొనసాగుతున్నదని 1950 రాష్ట్రపతి వల్ల దళిత క్రైస్తవులు ఏ హక్కులను కోల్పోయారు అని ప్రశ్నించుకుంటే ఈ ఉత్తర్వులు రాజ్యాంగంలోనే ఆర్టికల్ 14 15 25 లకు విరుద్ధంగా ఉండటమే కాకుండా అమాన వీయమైన, అమానుషమైన పద్ధతిలో నేటికీ అంటరానితనమును పాటిస్తున్న హిందూమతంలో కొనసాగమని బలవంతంగా రుద్దడంగాభావిస్తున్నామన్నారు దళిత క్రైస్తవులకు న్యాయం జరిగేంత వరకు గల్లి నుంచి ఢిల్లీ దాకా పోరాటాలకు సన్నద్ధం చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో దరసం వ్యవస్థాపక అధ్యక్షులు అరేకంటి భాస్కర్, ఉపాధ్యాయులు ప్రసాద్ చర్మకారుల సంఘం జిల్లా కార్యదర్శి సుమాల అంతోని, కెవిపిఎస్ నాయకులు కలుగొట్ల రాజా రమేష్, ఎస్ తిమ్మన్న సుమాల రాజు, గుడేకల్ ఆనంద్, కలుగొట్ల రంగన్న, గుంటప్ప, చీరాల దొడ్డి లక్ష్మన్న, గంగన్న, సోగనూరు రాముడు, ఎస్ఎఫ్ఐ మండల ప్రధాన కార్యదర్శి కలగొట్ల రాము తదితరులు పాల్గొన్నారు




# ఎమ్మెల్యే కాలే యాదయ్య ఏ పార్టీకి చెందిన వారో చెప్పాలి

## తండ్రిని కొడితే కొడుకు రావడం తప్పా?

## మాపై దాడి చేసిన వారికి మద్దతు తెలుపుతున్న ఎమ్మెల్యే

## బాధితుడు మాజీ సర్పంచ్ సుభాన్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఏ పార్టీకి చెందిన వారో చెప్పాలని నవాబ్ పెట్ మండల పరిధిలోని మూలమడ గ్రామానికి చెందిన సుభాన్ రెడ్డి అన్నారు. బుధవారం సుభాన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, తండ్రిని కొడితే కొడుకు రావడం తప్పా అని ప్రశ్నించారు. గ్రామంలో జరిగిన పాత కక్షల కారణంగా జరిగిన గొడవలకు ప్లాన్ ప్రకారం ఒక వర్గం వారు దాడి చేయగా తీవ్రంగా గాయపడ్డానని తెలిపారు. నాపై దాడి జరిగిన విషయం తెలుసుకున్న మా కొడుకు నరేందర్ రెడ్డి మా నాన్న పై ఎందుకు దాడి చేశారని వారిని అడగడానికి వెళ్తే మా కుమారునిపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని అన్నారు. మాపై దాడి చేసిన వారికి ఎమ్మెల్యే కాలే యాదయ్య మద్దతు తెలుపడం సరికాదని అన్నారు. గ్రామంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కిష్టయ్య పై దాడి చేస్తే మేము ఖచ్చితంగా వస్తామని దురుద్దేశంతో ముందు కిష్టయ్య పై దాడి చేశారని తెలిపారు. కిష్టయ్య పై ఎందుకు దాడి చేస్తున్నారని అడగగా నాపై ఇనుప రాళ్లతో దాడి చేశారని అన్నారు. నేను వికారాబాద్ పట్టణంలోని ప్రైవేట్ దవాఖానలో చికిత్స చేయించుకున్నానని, వేరే వారికి ఎలాంటి దెబ్బలు తగల లేవని అన్నారు. నాపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. నాపై దాడి జరిగిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి నన్ను పరామర్శించడం కోసం వచ్చిందని, ఎలాంటి రాజకీయ కోణం దాగి ఉండలేదని అన్నారు. ఆమెపై చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు.



# మూలమాడ దళిత కుటుంబంపై దాడి అమానుషం

## ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆగ్రహం





### సర్పంచ్ భర్త నరేందర్ రెడ్డిపై రౌడీషీట్ ఓపెన్ చేయాలి

### బాధితులను వదిలేసి, నిందితులకే సబితా ఇంద్రారెడ్డి మద్దతా

### ఎస్పీకి చేవెళ్ల ఎమ్మెల్యే డిమాండ్.. బాధితులకు అండగా ఉంటామని హామీ

**నిల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబు పెట్ మండలం**

వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం మూలమాడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక దళిత కుటుంబంపై జరిగిన దాడిపై చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. బుధవారం ఆయన మూలమాడ గ్రామాన్ని సందర్శించి, బాధితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. స్థానిక సర్పంచ్ భర్త నరేందర్ రెడ్డి గ్రామంలో అరాచకాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఎస్సీ కాలనీపై పక్కా ప్రణాళికతో దాడికి తెగబడిన నరేందర్ రెడ్డిపై తక్షణమే రౌడీ షీట్ ఓపెన్ చేయాలని జిల్లా ఎస్పీని డిమాండ్ చేశారు. గతంలోనూ సదరు వ్యక్తిపై అట్రాసిటీ కేసులు ఉన్నాయని, ఇలాంటి వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గత స్థానిక ఎన్నికల్లో నరేందర్ రెడ్డికి వ్యతిరేకంగా దళిత వర్గానికి చెందిన అభ్యర్థి పోటీ చేశారనే కక్షతోనే, రాజకీయ కోణంలో ఈ దాడికి పాల్పడ్డారని ఎమ్మెల్యే ఆరోపించారు.

**బిఆర్ఎస్ నేతల తీరుపై ధ్వజం..**

ఇదే సమయంలో గ్రామాన్ని సందర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ల తీరును కాలే యాదయ్య తీవ్రంగా తప్పుబట్టారు. బాధితులను పరామర్శించి న్యాయం చేయాల్సింది పోయి, కేవలం నిందితుల వైపు ఉన్న వర్గాన్ని మాత్రమే కలిసి మాట్లాడటం వారి స్థాయిని దిగజార్చుకోవడమేనని విమర్శించారు.

?ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధితులకు తగిన న్యాయం చేయాలని స్థానిక పోలీస్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామ్ రెడ్డి, మల్ రెడ్డి, నాగిరెడ్డి, రావు గారి వెంకట్ రెడ్డి మహమ్మద్ రఫీ, ప్రభాకర్ తో పాటు మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జగద్గిరి నగర్ లో జనాల గోడు అధికారులు పట్టించుకోవడం లేదు.

## ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన, ధర్నాలు చేసిన ఫలితం శూన్యం..

## బిఆర్ఎస్ నాయకులు కొలుకుల జైహింద్

**కుత్బుల్లాపూర్ నీలగిరి వార్త ప్రతినిధి టి. రమేష్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరి నగర్ లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. కార్పొరేషన్ రద్దు అయిన నాటినుండి అధికారులు పూర్తిగా నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారని బి ఆర్ ఎస్ నాయకులు కొలుకుల జైహింద్ అధికారులు తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానికుల ఫిర్యాదు మేరకు బుధవారం జగద్గిరి నగర్ లో ఆయన పర్యటించి సమస్యను పర్యవేక్షించారు. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా మున్సిపల్ అధికారులు సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. జగద్గిరి నగర్ లో డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని పలు దఫాలుగా అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ స్పందించకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.ఈ సమస్య పరిష్కారం మంచినీటితో మురుగునీరు కలిసి ప్రవహిస్తున్న వలన ప్రజల కుళాయిలలో మురుగునీరు రావడం ఇక్కడ గత కొన్ని రోజులుగా పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవికాలంలోనే సమస్య ఎంత జటిలంగా ఉంటే రానున్న వర్షాకాలంలో ఎలా ఉంటుందని ప్రశ్నించారు.వెంటనే మునిసిపల్ అధికారులు, జలమండలి అధికారులు స్పందించి సమస్య సమస్య పరిష్కరించకపోతే బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు, జలమండలి కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంతోష్. విజయ్. శ్రీనివాస్ రాకేష్. లత. పద్మ. ఉమా. లావణ్య. కనకమ్మ. బస్తీవాసులు పాల్గొన్నారు.





# సంపద కార్పొరేట్‌లకు... భారాలు ప్రజలకు – ఇదే మోడీ ఆర్థిక విధానం

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వియస్. బోస్,

## సి పి ఐ ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా

**కుత్బుల్లాపూర్ నీలగిరి వార్త ప్రతినిధి టి. రమేష్ :**

దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్--డీజిల్, వంటగ్యాస్, విద్యుత్ చార్జీలు, విద్యా--వైద్య ఖర్చులు నిరంతరం పెరుగుతూ సామాన్య ప్రజల జీవనాన్ని దుర్భరంగా మారుస్తున్నాయని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ధరల నియంత్రణలో పూర్తిగా విఫలమయ్యాయని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) తీవ్రంగా ఖండిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వియస్. బోస్ అన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి సమితి పిలుపులో భాగంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సీపీఐ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వియస్. బోస్ మాట్లాడుతూ ప్రజల జీవన వ్యయం ఎంత బాగా పెరిగిందని, ఎన్నికల సమయంలో “అచ్చే దిన్”, “అభివృద్ధి” పేరుతో గొప్పలు చెప్పిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేడు ధరల పెరుగుదలపై ఒక్క మాట మాట్లాడటం లేదన్నారు.అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గినప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకు తగ్గడం లేదన్నారు. కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రాయితీలు ఇచ్చే ప్రభుత్వాలకు ప్రజలకు సబ్సిడీలు ఇవ్వడం భారంగా ఎందుకు కనిపిస్తోందని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోతే, మార్కెట్లో మాత్రం అధిక ధరలకు ఎవరు బాధ్యులు అని వారు ప్రశ్నించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వలేని ప్రభుత్వాలు కనీసం ధరలను నియంత్రించడంలో పూర్తిగా విఫల మవుతున్నాయన్నారు. సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.మాట్లాడుతూ ప్రజల కష్టాలు పట్టించుకోకుండా ప్రచార ఆర్భాటాలకు, కార్పొరేట్ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని సీపీఐ హెచ్చరిస్తోందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే నియంత్రించాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనిడిమాండ్ చేశారు.ధర్నా అనంతరం సిపిఐ కార్యవర్గం జిల్లా డి ఆర్ ఓ మాలతీ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాలో ప్రజా నాట్యమండలి కళాకారులు ఆలపించిన గేయాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువజనులు, కార్మికులు పెద్ద ఎత్తున



పాల్గొని ధరల పెరుగుదలపై ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు వెంటనే చర్యలు చేపట్టకపోతే ఆధ్వర్యంలో మరింత ఉధృతమైన ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు జీ. దామోదర్ రెడ్డి, డీజీ. సాయిలు గౌడ్,తోటపల్లి శంకర్, హరినాథ్ రావు,కె. స్వామి, టి. సత్య ప్రసాద్, రచ్చ కిషన్,నిమ్మల నర్సింహా, యాదయ్య గౌడ్,కృష్ణ, లక్ష్మీ, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పి. లక్ష్మణ్, మండల కార్యదర్శులు దర్శనం యాదగిరి, స్వామి,పి.శ్రీనివాస్, బాబు,నాగరాజు,నరేంద్ర ప్రసాద్, ఈశ్వర్,రాములు గౌడ్,



ప్రజానాట్యమండలి అధ్యక్ష, కార్యదర్శులు ప్రమీల,వెంకటాచారి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు హైమావతి గిరిజన సమాఖ్య స్వరూప జిల్లా కౌన్సిల్ సభ్యులు నర్సింహా రెడ్డి, మాధవి, రాంనారాయణ, నర్సింహ,మహాలక్ష్మి, బాపిరాజు, బాలరాజ్, జయచంద్ర, ఇస్తరి,దస్తగిరి, వెంకటరమణ, బషీర్,ఆన్వార్, మహేష్, అజీజ్,గిరిజ, మణెమ్మ,రమ,సదానంద్,నర్సింహారెడ్డి,బాబు,జంగయ్య,అశోక్,వెంకటేష్ లతో పాటు వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవాలయ భూమి కౌలు వేలం

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూన్ 10

మునగాల:మండలపరిధిలోని బరాఖత్ గూడెం,గ్రామపంచాయితీ శివారులో గల స్వయంభూ శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన 25ఎకరాల దేవాలయ భూములకు 2026-27 సంవత్సరానికి గాను దేవాదాయధర్మాదాయ చట్టం ప్రకారం కౌలు వేలంపాట బుధవారం దేవాలయం ప్రాంగణంలో నిర్వహించారు.ఈ వేలం పాట దేవాలయ చైర్మన్ శ్రీనివాసరావు, ఈఓసత్యనారాయణ సమక్షంలో నిర్వహించగా, సుమారు 400మందికి పైగా రైతులు వేలంపాట పాల్గొన్నారు. ఈ వేలం పాటలో దేవాలయానికి చెందిన 19ఎకరాల మాగాణి భూమిని గ్రామానికి చెందిన పొలదాసు వీరమ్మ, ఆరు ఎకరాల మాగాణి భూమిని గ్రామానికి చెందిన గడ్డం సుబ్బారావు దక్కించుకున్నారు. కౌలు వానాకాలం 12బస్తాల ధాన్యం (70కెజీలు), యాసంగి 11బస్తాల ధాన్యం (70కెజీలు)చొప్పున ఇచ్చే ఖరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ పోలిశెట్టి శ్రీనివాసరావు, ధర్మకర్తలు గోవింద రామారావు, గుడిపాటివెంకటరమణ, ఇనుగుర్తి వీరాచారి, కొర్రా తులసి, వట్టె సైదులు, కొండా గోపయ్య, ఆలయ ప్రధాన అర్చకులు కందాళ శ్రీనివాసాచార్యులు, గ్రామపెద్దలు కాలె సామేలు, ఉప్పుల నాగిరెడ్డి, వీరారెడ్డి,ఏనుగుల నాగేశ్వరరావు, వేనేపల్లి రమేష్ బాబు, నరాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# మాదిగ విద్యార్థులు వర్గీకరణ ఫలాలుఅందిపుచ్చుకోవాలి

## చదువు చదివించి సాధించు

## గో టు విలేజ్ కార్యక్రమం

కొత్తపల్లి అంజయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ మునగాల మండలం ఇంచార్జ్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూన్ 10

మునగాల:మాదిగరిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు గో టు విలేజ్ కార్యక్రమంలో భాగంగా ఎం ఎస్ పి మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనుమాదిగ ఆధ్వర్యంలో మునగాల మండల కేంద్రం స్థానిక గ్రంథాలయంలో, ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, ఎం జె ఎఫ్ అనుబంధ సంఘాల మండలసన్నాహక సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది,ఈకార్యక్రమనికి అతిథులుగా మునగాలమండలఇన్చార్జి ఎం.ఎస్.పి.జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, పాల్గొని మాట్లాడుతూ,మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించుకున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను గ్రామాలలో వున్న మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు ఉపయోగించుకొని ఉద్యోగాలు సాధించేలా చైతన్య పరచడం కోసం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.జాతి ఆత్మగౌరవ పతాకమైన ఎమ్మార్పీఎస్ దిమ్మెలను ప్రతి గ్రామంలో నిర్మాణం చేసుకొనిజూలై 7న తేదీన జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామాలలో పెద్ద ఎత్తున పండగ వాతావరణం లో చేపట్టాలని అన్నారు. మే 25 నుండి జులై 5 వరకు కొనసాగే గో టు విలేజ్ 40 రోజుల కార్యక్రమం సందర్భంగా ప్రతి గ్రామాలలో జాతిని సంఘటితం చేస్తూ ప్రచారాలలో పాల్గొని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ జాతిని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో లంజపల్లి రవి, క్రాంతి, గోపి, వంశి, భరత్, కార్తీక్, వెంకటేష్,తదితరులు
తదితరులు పాల్గొన్నారు..




# వేములవాడ పట్టణంలో 11 , 24 వార్డులలో వార్డ్ సభలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి హామీప్రజా సమస్యలపై ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆరారాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని 11, 24 వార్డుల్లో నిర్వహించిన వార్డు సభల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలు, అవసరాలు, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంశాలపై ప్రజలు చేసిన వినతులను శ్రద్ధగా విన్నారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించడమే వార్డు సభల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.





ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రజల సూచనలతోనే అభివృద్ధి కార్యక్రమాలువేములవాడ పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల సూచనలు, సలహాలు అభివృద్ధి కార్యక్రమాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని విప్ ఆది శ్రీనివాస్ అన్నారు ఇచ్చట మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు వైస్ చైర్మన్ నరాల శేఖర్ కౌన్సిలర్ వెంగళ అనిత శ్రీకాంత్ అన్నారం శ్రీనివాస్ పట్టణ సీఐ వీరప్రసాద్ మున్సిపల్ కమిషనర్ లోకేష్ మున్సిపల్ సిబ్బంది కౌన్సిలర్ కోక్కుల బాలకృష్ణ రాజు పీర్ మహ్మద్ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అంగన్వాడి ఆశ సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి( సతీష్)

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదినాని బీసీ సంక్షేమ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ లోని ప్రభుత్వ దవాఖాన లో బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘాల నాయకులు జాజుల జన్మదినాన్ని పురస్కరించుకొని సంక్షేమ సంఘం జిల్లా బాధ్యులు నాగుల కనకయ్య గౌడ్ కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు పేషెంట్ల అనుచరులకు అన్నప్రసాద వితరణ చేశారు , ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రీనివాస్ గౌడ్ తన పోరాటాలతో బీసీ విద్యార్థులకు బోధనా రుసుముతో పాటు సంక్షేమ వసతి గృహాల ఏర్పాటుకు కృషి చేశారని తెలిపారు. అలాగే జనాభా దామాషా ప్రకారం బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్ల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నారని అన్నారు.బీసీ వాదం తన ఊపిరిగా చేసుకున్న వ్యక్తి అని తెలిపారు. అందరి ఆదరాభిమానాలతో శ్రీనన్న గారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు రాచమల్ల రాజు , దొగ్గలి శ్రీధర్, మంతెన కిరణ్ , కాయితోజు బ్రహ్మచారి,విద్యార్థి సంఘం నేతలు నారోజు రాకేష్ చారి , యువజన సంఘం నేతలు మాదాసు సంజీవ్, మహిళా నాయకురాలు దేవరకొండ సంతోషి, గాజె ప్రజ్యోత్ , బోయిని ప్రశాంత్, కుటుంబ ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్తున్న కేడీసీసీ ఉద్యోగులను సన్మానించిన ప్యాక్స్ ఛైర్మెన్ వేములవాడ పాలకవర్గం..

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన కరీంనగర్ డిసిసిబి బ్యాంక్ ఉద్యోగులు బదిలీపై వెళ్తుండగా వారిని బుధవారం ప్యాక్స్ చైర్మెన్ ఏనుగు తిరుపతిరెడ్డి ఘనంగా శాలువతో సత్కరించి సన్మానించారు వృత్తిలో బదిలీలు తప్పనిసరిగా ఉంటాయని ఉద్యోగం చేసినచోట ఎంతో బాధ్యత రాహిత్యంతో ఉండి తమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించి బదిలీపై వెళ్తున్న వారిని సన్మానించడం చాలా ఆనందంగా ఉందన్నారు. బదిలీపై వెళ్తున్న బ్యాంకు స్టాఫ్ అరుణ్ కుమార్, ఝాన్సీ, శ్రీకాంత్ లకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్లు రాజయ్య, సంజీవరెడ్డి, కొండ శేఖర్, అమృత, సీఈఓ లక్ష్మణ్, మాజీ డైరెక్టర్లు గుడిసె సదానందం, రాచర్ల మహేందర్, కేడీసీసీ బ్యాంకు మేనేజర్ విజయ్ పవన్, ఉద్యోగులు సతీష్, శ్వేత, లావణ్య, అంజలి విమల, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# ఒకే వస్తువు - ఓకే ధర సాధన కోసం జూన్ 12 న చలో ఢిల్లీ

వస్తువులపై ధరల ముద్రణ కోసం ఏ బి జి పి దేశవ్యాప్త ఉద్యమం

ఏబిజిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగమల్ల సురేష్.

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతి నిధి (సతీష్ )



ఎం ఆర్ పి ప్రస్తుతం వినియోగదారుల రక్షణ సాధనం కాకుండా, మార్కెటింగ్ , ధరల మోసం చేసే సాధనంగా మారిందని, మాక్సిమం రిటైల్ ప్రైస్ (ఎమ్మార్పీ)నియంత్రణ చట్టం తీసుకురావాలని , వస్తువులపై ధరల ముద్రణ కోసం ఏ బి జి పి దేశవ్యాప్త ఉద్యమం నిర్వహిస్తుందని, అందులో భాగంగానే ఈనెల 12న ఒకే వస్తువు - ఓకే ధర సాధన కోసం జూన్ 12 న చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అఖిల భారతీయ గ్రహక్ పంచాయతీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగమల్ల సురేష్ తెలిపారు. ఈ మేరకు బుధవారం రోజున నాగమల్ల సురేష్ మీడియాకు ప్రకటన విడుదల చేశారు.
మొదటగా వినియోగదారుల్లో అవగాహనా కల్పించి, ప్రధానమంత్రి నరంద్ర మోదీ కి దేశ వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ల ద్వారా వినతి పత్రాలను సమర్పించే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కంపెనీలు తమ ఇష్టానుసారం అత్యధిక ఎమ్మార్పీ పెట్టి తర్వాత భారీ డిస్కౌంట్లు ప్రకటించి వినియోగదారులను మోసం చేస్తు అసలు తయారీ ఖర్చుతో పోలిస్తే ధరలు అనేక రెట్లు పెంచుతున్నారని ,.ఆన్లైన్లో మాల్స్‌లో ఒకే వస్తువుకు విపరీత ధర తేడాలు ఉంటున్నాయన్నారు. వినియోగదారుడికి అసలు ధర, లాభం, సరైన విలువ గురించి స్పష్టత ఉండడం లేదన్నారు. అందుకే ఎబిజీపి వినియోగదారులను చైతన్యవంతులు చేయడానికి, మోసాలను అరికట్టడానికి దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రధానంగా ఎం.ఆర్.పి పై గరిష్ట పరిమితి (సీలింగ్) నిర్ణయించే చట్టం తీసుకురావాలనీ,ఉత్పత్తిపై తయారీ ఖర్చు జీఎస్టీ చెల్లించిన మొదటి అమ్మకపు ధర తప్పనిసరిగా ముద్రించాలనీ,మోసపూరిత డిస్కౌంట్ లపై నిషేధం విధించాలనీ, ఎమ్మార్పీ దుర్వినియోగాన్నినియంత్రించేందుకు స్వతంత్ర కమిషన్/అథారిటీ ఏర్పాటు చేయాలని, ఉల్లంఘనలకు కఠిన శిక్షలు విధించేలా చట్ట సవరణలు చేయాలనే డిమాండ్లతో
జూన్ 12,2026 న చలో ఢిల్లీ ప్రోగ్రాం ను నిర్వహిస్తున్నామని , ఇందులో భాగంగా జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కారిక్రమానికి తెలంగాణ ప్రాంతం నుండి ఏబీజీపీ కార్యకర్తలతో పాటు కన్స్యూమర్ క్లబ్స్ సభ్యులు తరలి వెళ్ళనున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# జెన్ జెడ్ పాటని రిలీజ్

## ప్రారంభించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ..

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతి నిధి (సతీష్)

భారత ప్రధాని నరేంద్రమోడి నేటితో 12 ఏళ్ల పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో మోదిపై రూపొందించిన మాస్ జెన్ జెడ్ ర్యాప్ సాంగ్ ని బుధవారం రోజున కరీంనగర్లోని శ్రీ మహాశక్తి దేవాలయంలో కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ చేతుల మీదుగా పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ దేశం కోసం,నేటి యువత కోసం నిర్విరామంగా పనిచేస్తున్న ప్రపంచనేత మోదిపై చేసిన పాట బాగుందని కొనియాడారు.మోదీ యువతకోసం ప్రవేశపెట్టిన అనేక పథకాలను బీజేవైఎం ఆధ్వర్యంలో వారికి చేరవేసే విధంగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ,కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ,డిప్యూటీ మేయర్ సునీల్ రావు , బిజెపి రాష్ట్ర ,జిల్లా నేతలు , కార్పోరేటర్లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ పట్టణ స్వర్ణకార సంఘం ప్రజాస్వామ్య పద్ధతిలో బ్యాలెట్ ఎన్నికలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులుగా రంగు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా కనపర్తి కిరణ్ విజయం ఎన్నికల్లో గెలుపొందిన పట్టణ స్వర్ణ కార సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులను సంఘ సభ్యులు ఘనంగా సన్మానం
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని వేములవాడ పట్టణ స్వర్ణకార సంఘం 7 వ సారి ఎన్నికలు ఈ రోజు పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలో ప్రజాస్వామ్య పద్ధతిలో బ్యాలెట్ ద్వార మూడు ఏండ్ల పదవి కాలంకు గాను ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగినవి
పట్టణంలో స్వర్ణకార వృత్తి సంఘం సభ్యులు 236 మంది సభ్యులకు గాను 232 మంది సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఇట్టి ఎన్నికల్లో అధ్యక్ష అభ్యర్థులుగా గిన్నెల శ్రీనివాస్,రంగు శ్రీనివాస్ లు మరియు ప్రధాన కార్యదర్శులుగా కనపర్తి కిరణ్ కుమార్,కనపర్తి రామ్ కుమార్లు పోటీచేయడం జరిందని ఎన్నికల నిర్వాహకులు తెలిపారు.
అధ్యక్షులుగా పోటీలో నున్న గిన్నెల శ్రీనివాస్ కు 106 ఓట్లు , విజేత గా రంగు శ్రీనివాస్ కు122 ఓట్లు ప్రధాన కార్యదర్శులుగా పోటీలో కనపర్తి కిరణ్ కుమార్ కు 159 ఓట్లు ,కనపర్తి రామ్ కుమార్ కు 68 ఓట్లు లభించాయి. అధ్యక్షునిగా 16 ఓట్లతో రంగు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా 91 ఓట్లతో కనపర్తి కిరణ్ విజయం సాధించారు.ఓట్లు వేసి గెలిపించిన స్వర్ణకార సంఘం సభ్యులకు గెలుపొందిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నికల పరిశీలకులుగా పొలాస నరేందర్, పొలాస శంకరయ్య, పొలాస రాజేశ్వర్ తిప్పర్తి హ్యాన్మాండ్లు ఇందురి రామయ్య వ్యవహరించగా ఎన్నికల నిర్వాహకులు శ్రీరామోజు శ్రీనివాస్,శ్రీ రామోజు



శివకుమార్ ,గజ్జెల హన్మయ చారి,కట్ట రమణ, కత్తు రోజు వెంకటేష్ తదితరులు సమర్ధవంతంగా ఎన్నికలను నిర్వహించి అందరి మన్ననలను పొందారు.కార్యక్రమంలో విశ్వకర్మ టీవీ చానల్ ప్రోప్రేటర్ కొండోజు రవీంద్ర చారితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రజాస్వామ్య ప్రయాణంలో నేడు ఒక చారిత్రాత్మక మైలురాయి.

### దేశ రాజకీయ చరిత్రలో సువర్ణ అధ్యాయం.

### 4,399 రోజుల సుపరిపాలన ప్రజాస్వామ్య పాలనతో మోదీ సరికొత్త రికార్డు.

### వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశంలో అత్యధిక కాలం సేవలందించిన ఎన్నికైన ప్రధానమంత్రిగా చరిత్ర సృష్టించడం ప్రతి భారతీయుడికి అపార గర్వకారణం.ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని, శివనగర్లో మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి, అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మోదీ కి దీర్ఘాయుష్షు, సంపూర్ణ ఆరోగ్యం, అలాగే మాతృభూమి సేవలో మరింత శక్తి కలగాలని ప్రార్థించాము.ఈ అపూర్వ మైలురాయిని పురస్కరించుకుని ఈరోజు వరంగల్ జిల్లా వ్యాప్తంగా బీజేపీ శ్రేణులు పండుగ వాతావరణంలో సంబరాలు.మోదీ నాయకత్వంలో దేశం సేవ, సుశాసన్, గరీబ్ కల్యాణ్, వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు సాగుతోంది. ఆయన ప్రజా జీవితంలోని ప్రతి రోజు మా భారతి సేవకు, 146 కోట్ల భారతీయుల సంక్షేమానికి అంకితమైంది.–“2014 మే 26న దేశ ప్రధానిగా మొదటిసారి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి, 2019 2024 ఎన్నికల్లో వరుసగా మూడు సార్లు తిరుగులేని ప్రజాదరణతో మోదీ దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారు. గత పాలకుల వలె కాకుండా ఎలాంటి విరామం లేకుండా 4,399 రోజుల పాటు నిరంతరాయంగా ప్రజాస్వామ్యయుతంగా ప్రధానిగా ఈ ఘనత సాధించడం యావత్ దేశానికి గర్వకారణం.నెహ్రూ కాలంలో దేశ జనాభా 34 కోట్లు మాత్రమే ఉండగా, నేడు 146 కోట్లకు పైగా ఉన్న విభిన్న సవాళ్లతో కూడిన భారతదేశాన్ని ప్రధాని మోదీ ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా నిలబెట్టారు. డిజిటల్ విప్లవం, ఆర్టికల్ 370 రద్దు, ఉచిత రేషన్, ఆయుష్మాన్ భారత్ వంటి సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత నాయకుడు మోదీ . ‘వికసిత్ భారత్’ లక్ష్యంతో దేశాన్ని ప్రపంచ అగ్రగామిగా నిలిపేందుకు అహర్నిశలు



శ్రమిస్తున్న ప్రధాని మోదీ కి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాము.”భారత మాత సేవలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి సీతారామచంద్రస్వామి మరింత శక్తి, ఆరోగ్యం, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాము.ఈ పూజా కార్యక్రమంలో బీజేపీ ఐటీ కన్వీనర్ ఆడెపు వెంకటేష్, జిల్లా నాయకులు బైరి శ్యాంసుందర్, సుంచు కేశవ్, ఇనుముల అజయ్, శివనగర్ మండల బీజేపీ నాయకులు మార్త ఉషారాణి, బండి సుజాత, పన్నీరు బిక్షపతి, ఎం మల్లారెడ్డి, తాళ్ల పెల్లి శ్రీనివాస్, బోడకుంట్ల శివశంకర్, కందుకూరి విజయ్ కుమార్, పాండవుల రాజు, ముత్తినేని రవి, పోషాల సతీష్, శెట్టి రమేష్, శ్రీనివాస్, పావుశెట్టి స్వరూప, నగేష్, చిదురాల సాయి, నవీన్, మధు, రాజు కార్యకర్తలు కూడా పాల్గొని మోదీ నిరంతర దేశసేవకు విజయం చేకూరాలని ప్రార్థించారు.

# ఏకాంతంగా ఉన్న జంటను బెదిరించి, బ్లాక్‌మెయిల్ చేసి దోపిడీకి పాల్పడిన.

### ముగ్గురు పాత నేరస్థుల అరెస్ట్ - నగదు, ఉంగరాలు, మోటార్ సైకిల్ స్వాధీనం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నిర్మానుష్య ప్రదేశంలో ఏకాంతంగా ఉన్న ఒక యువతీ యువకులను ఫోటోలు, వీడియోల పేరుతో భయభ్రాంతులకు గురిచేసి, బ్లాక్‌మెయిల్ చేస్తూ వారి వద్ద నుండి బంగారు, వెండి ఉంగరాలను బలవంతంగా లాక్కొని, యువతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ముగ్గురు నిందితులను పోలీసులు చాకచక్యంగా పట్టుకొని అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి ఒక బంగారు ఉంగరం, ఒక వెండి ఉంగరం, మూడు సెల్‌ఫోన్లు మరియు నేరానికి ఉపయోగించిన పల్సర్ మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు .నిందితుల వివరాలు: 1. బౌరి పవన్ సింగ్ (21): వృత్తి కూలీ, నివాసం: వైఎస్ఆర్ నగర్, కాజీపేట్ (స్వస్థలం: కుత్బుల్లాపూర్, రంగారెడ్డి జిల్లా). ఇతనిపై గతంలో కాజీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక దోపిడీ కేసు ఉంది. 2. బౌరి రవీందర్ సింగ్ ఏ రవి (21):వృత్తి వెల్డింగ్ పని, నివాసం: వైఎస్ఆర్ నగర్, కాజీపేట్. ఇతనిపై గతంలో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో రెండు దోపిడీ కేసులు ఉన్నాయి. 3. బావురి సికెందర్ సింగ్ (26):నివాసం: వైఎస్ఆర్ నగర్, కాజీపేట్ (స్వస్థలం: ఘట్‌కేసర్, రంగారెడ్డి జిల్లా).ఘటన వివరాలు:07-06-2026 రోజున నిందితులు ముగ్గురూ (పవన్ సింగ్, రవీందర్ సింగ్, సికెందర్ సింగ్) మద్యం సేవించడానికి డబ్బులు లేకపోవడంతో, నిర్మానుష్య ప్రదేశాల్లో వెళ్లే వారిని బెదిరించి డబ్బులు గుంజుకోవాలని ప్లాన్ చేశారు. ఈ క్రమంలో ముగ్గురూ కలిసి సికెందర్ యొక్క పల్సర్ మోటార్ సైకిల్‌పై ఉర్సుగుట్ట - బట్టుపల్లి రోడ్డులోని భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో వేచి చూస్తున్నారు.ఆ సమయంలో ఒక యువకుడు, యువతి మోటార్ సైకిల్‌పై వచ్చి పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ఒక వెంచర్‌లోకి వెళ్లడాన్నినిందితులు గమనించారు. వారు లోపలికి వెళ్లిన కొద్దిసేపటికి నిందితులు ముగ్గురూ అక్కడికి చేరుకొని, ఏకాంతంగా ఉన్న ఆ జంటను చుట్టుముట్టారు. తమ సెల్‌ఫోన్లతో వారి ఫోటోలు, వీడియోలు తీసి ఈ వీడియోలను మీ తల్లిదండ్రులకు పంపుతాం, మీడియాలో పెడతాం అని తీవ్రంగా బెదిరిస్తూ బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు డిమాండ్ చేశారు.బాధితులు తమ వద్ద నగదు లేదని చెప్పగా, నిందితులు ఆ యువకుడిని చేతులతో విచక్షణారహితంగా కొట్టారు. బాధితుడు ఫోన్‌పే ద్వారా డబ్బులు పంపుతానని బ్రతిమిలాడినప్పటికీ, ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేసుకుంటే పోలీసులకు దొరికిపోతామని భావించిన నిందితులు దానికి నిరాకరించారు.ఆ తర్వాత




నిందితుడు పవన్ సింగ్ సదరు యువతి చేతికి ఉన్న బంగారు ఉంగరాన్ని బలవంతంగా లాక్కోగా, రవీందర్ సింగ్ ఆ యువకుడి చేతికి ఉన్న వెండి ఉంగరాన్ని లాక్కున్నాడు. ఇదే క్రమంలో సికెందర్ సింగ్ యువతి పట్ల అత్యంత అసభ్యకరంగా ప్రవర్తించాడు. అనంతరం బాధితుల ముందే ఆ వీడియోలను డిలీట్ చేసినట్లు నటించి, అక్కడి నుండి పరారయ్యారు.అరెస్ట్, రికవరీదోచుకున్న ఉంగరాలను కాజీపేటలో అమ్మితే పోలీసులకు దొరికిపోతామనే భయంతో, నిందితులు ముగ్గురూ వాటిని వరంగల్‌లో విక్రయించేందుకు మోటార్ సైకిల్‌పై వస్తుండగా, నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై శ్రవణ్, హెడ్ కానిస్టేబుల్ నరేందర్, కానిస్టేబుల్స్ వాజిద్, ప్రవీణ్, రెడ్డి హోంగార్డ్ నాగేశ్వరరావు పక్కా వ్యూహంతో నిందితులను అదుపులోకి తీసుకున్నారు.పంచ్ సాక్షుల సమక్షంలో నిందితులను విచారించగా వారు నేరాన్ని అంగీకరించారు. నిందితుల నుండి క్రింది సొత్తును స్వాధీనం చేసుకొని సీజ్ చేయడం జరిగింది:ఆకుల డిజైన్ కలిగిన ఒక బంగారు ఉంగరం ఒక వెండి ఉంగరం మూడు సెల్‌ఫోన్లు నేరానికి ఉపయోగించిన పల్సర్ మోటార్ సైకిల్నిందితులను అరెస్ట్ చేసి తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం న్యాయస్థానం ముందు హాజరుపరుస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. నిర్మానుష్య ప్రాంతాల్లో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# జర్నలిస్టుల పిల్లల పాఠశాల ఫీజుల్లో 50% రాయితీ ఇవ్వాలి: జిల్లా కలెక్టర్‌కు ‘టీఎస్జేయూ’ వినతి.

### నిర్మల్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నరగౌని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ నేతృత్వంలో కలెక్టర్‌తో భేటీ

**నిర్మల్ బ్యూరో నీలగిరి వార్త**

జిల్లాలో అహర్నిశలు శ్రమిస్తూ ప్రజా సమస్యలపై వార్తా కథనాలు రాస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం పెద్దపీట వేయాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీజేఖ) రాష్ట్ర కమిటీ కోరింది. బుధవారం నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాను టీఎస్జేయూ రాష్ట్ర, జిల్లా నేతలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డా. పురుషోత్తం నరగౌని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు ఒక సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు స్థానిక కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల ఫీజుల్లో 50 శాతం రాయితీ (కన్సెషన్) కల్పించేలా యాజమాన్యాలకు తగిన ఆదేశాలు జారీ చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.?నిర్మల్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక:అంతకుముందు, నిర్మల్ జిల్లా టీఎస్జేయూ గత కార్యవర్గ కాలపరిమితి ముగియడంతో రాష్ట్ర కమిటీ పర్యవేక్షణలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షుడిగా సిరిగే రమేష్, ఉపాధ్యక్షుడిగా గోగుర్ల సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాహుల్ గౌడ్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన నిర్మల్ జిల్లా బాధ్యులకు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నరగౌని, ప్రధాన కార్యదర్శి



తోకల అనిల్ కుమార్ శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.?ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షుడు సిరిగే రమేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. నిర్మల్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల హక్కుల సాధన కోసం, వారి కుటుంబాల సంక్షేమం కోసం నూతన కార్యవర్గం అహర్నిశలు పనిచేస్తుందని, యూనియన్ జెండాను జిల్లాలో మరింత బలంగా ముందుకు తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర, జిల్లా స్థాయి ముఖ్య నేతలు, వర్కింగ్ జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో మహిళలు వ్యాపార అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి.

### నైపుణ్యాభివృద్ధితో నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేసి ఆదాయాన్ని పెంచుకోవాలి:

### జీడబ్ల్యూఎంసీ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుని మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా మరింత ముందుకు సాగాలని జీడబ్ల్యూఎంసీ డిప్యూటీ కమిషనర్ (అడ్మిన్) సమ్మయ్య అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయ్ ఆదేశాల మేరకు ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ (గ్రాపీఖీపీజు) పథకం లబ్ధిదారుల కోసం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, మెప్మా ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిల్ హాల్‌లో నాలుగు రోజుల పాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ ముగింపు కార్యక్రమంలో బుధవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆహార ఉత్పత్తుల తయారీ, ప్రాసెసింగ్, నిల్వ, నాణ్యత ప్రమాణాలు, పరిశుభ్రత, ప్యాకేజింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్ వంటి అంశాలపై మహిళలకు సమగ్ర అవగాహన కల్పించినట్లు తెలిపారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేస్తే మార్కెట్లో ప్రత్యేక గుర్తింపు సాధించవచ్చని సూచించారు.ఆహార ఉత్పత్తుల నిల్వ కాలాన్ని పెంచేందుకు అనుసరించాల్సిన సాంకేతిక విధానాలు, నాణ్యత నియంత్రణ ప్రమాణాలు, ఆహార భద్రతకు సంబంధించిన జాగ్రత్తలపై నిపుణులు శిక్షణ అందించినట్లు చెప్పారు. మహిళలు ఈ శిక్షణ ద్వారా పొందిన పరిజ్ఞానాన్ని ఆచరణలో పెట్టి తమ వ్యాపారాలను విస్తరించుకోవాలని కోరారు.కార్యక్రమంలో భాగంగా కాశిబుగ్గ సర్కిల్‌కు చెందిన మహిళా సంఘాల సభ్యులకు రెండు రోజుల పాటు, కాజీపేట సర్కిల్‌కు చెందిన సభ్యులకు మరో రెండు రోజుల పాటు శిక్షణ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు ఉత్సాహంగా పాల్గొని వివిధ అంశాలపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో శిక్షణ సంస్థ ప్రతినిధులు, కాజీపేట సర్కిల్ టీఎంసీ కె. వెంకట్ రెడ్డి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు సునీల్ కుమార్, స్వాతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.






# భవన నిర్మాణాలు నిబంధనలకు అనుగుణంగా ఉండాలి.

### జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

భవన నిర్మాణాలు నిబంధనలకు అనుగుణంగా ఉండాలని జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయ్ పేర్కొన్నారు.బుధవారం హన్మకొండ నగరంలోని వికాస్ నగర్, గోపాల్‌పూర్, భీమారం, ఎర్రగట్టుగుట్ట, ఎక్సైజ్ కాలనీ ప్రాంతాల్లో నిర్మించిన పలు భవనాలను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న భవనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించడంతో పాటు, నిర్మాణాల కొలతలు, సెట్‌బ్యాక్‌లు, పార్కింగ్ సౌకర్యాలు, అనుమతుల ప్రకారం చేపట్టిన నిర్మాణ పనులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవన నిర్మాణ అనుమతులు, ప్రభుత్వ నిబంధనలు సాంకేతిక ప్రమాణాలను పూర్తిస్థాయిలో పాటించిన నిర్మాణాలకే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు మంజూరు చేయబడతాయని స్పష్టం చేశారు. ప్రజల భద్రత, నగర ప్రణాళికాబద్ధ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రతి దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలిస్తున్నామని తెలిపారు.దరఖాస్తుదారులు సమర్పించిన వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించిన అనంతరమే తుది నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. భవన యజమానులు నిర్మాణాలను అనుమతులకు అనుగుణంగా చేపట్టి నగరాభివృద్ధికి సహకరించాలని సూచించారు.ఈ పరిశీలనలో సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, టౌన్ ప్లానింగ్ అధికారులు అవినాష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No:

# మీనాక్షి నటరాజన్ నామినేషన్ ఆమోదించాలి.

## రాజనాల శ్రీహరి డిమాండ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

మీనాక్షి నటరాజన్ రాజ్యసభ తిరస్కరించడం భారత రాజ్యాంగం తిరస్కరించడం ఒక దళిత మహిళ ఏదో ఒక మహిళపై క్రమశిక్షణ చర్య తీసుకోలేదని అది క్రిమినల్ కేసుగా వక్రీకరించి రాజ్యసభ నామినేషన్ తిరస్కరించడం బిజెపి దురదృష్ట చర్య అని రాజీనాల అన్నారు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం రావడానికి సఖ్యతతో నటరాజన్ కీలక పాత్ర పోషించింది తెలంగాణ ఇన్చార్జిగా వ్యవహరిస్తూ అన్ని రంగాలలో తనదైన శైలిలో అందర్నీ ఆకట్టుకుంటూ రేపు 2029లో భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారులకు వస్తుందని భయంతో ఇట్లాంటి చర్యలకు పూనుకున్నారు వెంటనే ఆమె యొక్క రాజ్యసభ నామినేషన్ ఆమోదించాలని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్.. వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలే పాక ప్రసాద్ పాల్గొన్నారు




# దేవాదాయ ధర్మాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా మురళీధర్-సురేఖ ఆధ్వర్యంలో.

## ఉర్సు చమన్ సి ఆర్ సి భవన్

## "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" (99 రోజుల కార్యాచరణ)కార్యక్రమశీ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ మహా నగర పాలక సంస్థ 40 వ డివిజన్లోని వార్డు సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీర్జా అత్తర్ హాజరయ్యారు. అదేవిధంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు డబ్ల్యూఎంసి మున్సిపల్ అధికారులు అర్ ఐ, ప్రవీణ్ ,జిపిఓ గణేష్,ఏడి,బిల్ కలెక్టర్ రాజ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాల గురించి వివరించి గత గ్రామసభలో దరఖాస్తు చేసుకున్న వారికి లబ్ధి పత్రాలను ఇవ్వడం జరిగింది అదేవిధంగా ఆసరాపెన్షన్, ఇందిరమ్మ ఇండ్లు, రాబోవు వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని విద్యుత్ తీగలను స్తంభాలను మరమ్మత్తులు చేయించడం కొత్త వాటిని పునరుద్ధరించడం వంటి సమస్యలు డివిజన్లో ఎక్కువ మొత్తంలో వస్తున్నాయన్నారు అధికారుల సమక్షంలో కొంతవరకు పరిష్కరించి జరగాల్సిన పనులను గురించి ముందుకు సాగుతున్నామని ప్రజల సమస్యల పట్ల కూడా కొండా దంపతులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని కార్యక్రమంలో పేర్కొన్నారుఈ కార్యక్రమంలో లిడివిజన్ ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకలు అంగన్వాడి టీచర్లు, ఆర్పీలు, ఆశ వర్కర్లు జవాన్లు, బూత్ ఇన్చార్జులు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.




# బాధ్యతను మించిన మానవత్వం.

## ఆపదలో అండగా నిలిచిన పర్వతగిరి సీఐ రాజగోపాల్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఉరుకుల పరుగుల యాంత్రిక జీవనంలో రోడ్డుపై ప్రమాదం జరిగితే చూసీచూడనట్లు వెళ్లిపోయే ఈ రోజుల్లో, ఖాకీ చొక్కా వెనుక ఉన్న కరుణను ఓ పోలీస్ అధికారి కళ్లకు కట్టారు. హంటర్ రోడ్డు నుంచి తన విధులకు వెళ్తున్న పర్వతగిరి సీఐ రాజగోపాల్, జేఎస్ఎం కళాశాల వద్ద కారు స్కూటీని ఢీకొట్టిన ప్రమాదాన్ని గమనించారు. స్కూటీపై ప్రయాణిస్తున్న దంపతులు రక్తపు మడుగులో తీవ్ర గాయాలతో పడి ఉండటం చూసి ఆయన తక్షణం స్పందించారు. తన ప్రయాణాన్ని ఆపి, క్షణం కూడా ఆలోచించకుండా వెంటనే ఒక ఆటో మాట్లాడి, గాయపడిన వ్యక్తిని అందులో ఎక్కించారు. కేవలం ఆస్పత్రికి పంపించి చేతులు దులుపుకోకుండా, స్వయంగా ఆ ఆటోలోనే తోడుగా కూర్చుని హంటర్ రోడ్డులోని మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులతో నేరుగా మాట్లాడి అత్యవసర వైద్య సేవలు అందేలా చూడటమే కాకుండా, భయంతో ఉన్న ఆ దంపతులకు కొండంత భరోసా ఇచ్చారు. ఎవరి పనుల్లో వారు బిజీగా ఉంటూ సాటి మనుషుల పట్ల పట్టింపు లేని ప్రస్తుత సమాజంలో, ఒక నిరుపేద కుటుంబం ప్రాణాలు కాపాడేందుకు సకాలంలో స్పందించిన సీఐ రాజగోపాల్ తీరు నేటి యువతతో పాటు పాత తరానికి సైతం ఆదర్శంగా నిలుస్తూ ప్రతి ఒక్కరి మన్ననలు పొందుతోంది.





# టీకేఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకారపు మోహన్ ఆధ్వర్యంలో.

# తెలంగాణ కుమ్మరుల (శాలివాహన) సంఘం ఉమ్మడి జిల్లా రౌండ్ టేబుల్ సమావేశం.





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

తెలంగాణ కుమ్మరుల (శాలివాహన) సంఘం ౧ఖూ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకారపు మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుమ్మరులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల ప్రజావ్యతిరేక, కులవృత్తి వ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.పదేళ్ల పాటు అధికారంలో ఉన్న గత బీఆర్ఎస్ ప్రభుత్వం శాలివాహన కార్పొరేషన్‌కు కనీస నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేసింది."శాలివాహన భవన్" నిర్మాణాల పేరుతో కేటాయింపులు జరిపినప్పటికీ, క్షేత్రస్థాయిలో వాటిని పూర్తి చేయకుండా కుమ్మరులను మోసం చేశారు.కులవృత్తుల ఆధునికీకరణకు బీఆర్ఎస్ హయాంలో ఎలాంటి నిర్మాణాత్మక చర్యలు తీసుకోలేదు.కాంగ్రెస్ పాలనలో కులవృత్తుల కార్పొరేషన్లు ఉత్సవ విగ్రహాలుగా మారాయి. నిధులు లేక, పథకాలు అందక వృత్తిదారులు అప్పులపాలవుతున్నారు.ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కుమ్మరుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించింది.బీసీల ఆత్మగౌరవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తాకట్టు పెట్టిందని, కుమ్మరుల సమస్యలపై ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.కుమ్మరుల న్యాయమైన పోరాటంలో భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ స్పష్టం చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం "పీఎం విశ్వకర్మ యోజన" ద్వారా సాంప్రదాయ కులవృత్తుల వారికి ఆర్థిక సహాయం, శిక్షణ మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తోందని గుర్తుచేశారు.తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా నిద్ర మేల్కొని కుమ్మరుల సమస్యలను పరిష్కరించకపోతే, బిజెపి ఆధ్వర్యంలో శాలివాహన సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు౹శాలివాహనుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు బిజెపి పూర్తి పాత్రను పోషిస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ జాక్ అధ్యక్షులు శేషు, లింగాల జనార్దన్, అమరవాది సారంగపాణి, చెదరాజు వెంకటేశ్వర్లు, ఏనుగుతల యాదగిరి, బొడ్డుపల్లి ఏకాంబరం, సముద్రాల పరమేశ్వర్, కొన్నే సిద్ధులు, పైడిపాల రాజేశ్వర్, నిమ్మగడ్డ శ్రీను, సముద్రాల రాజకోటి, రఘుబాబు, రాజు జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి దసరా శ్రీనివాస్ జిల్లా ప్రధాన ఉపాధ్యక్షుడు వంగపల్లి కుమార్ దుబ్బాక నియోజకవర్గం కన్వీనర్ కుమ్మరి రాజు వివిధ జిల్లా నాయకులు జిల్లా అధ్యక్షులు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు కుమ్మరి సోదరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ పై.

# వరంగల్ తూర్పు కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోచం మైదాన్ సెంటర్లో కాంగ్రెస్ శ్రేణుల నిరసన కార్యక్రమం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

బుధవారం వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోచం మైదాన్ సెంటర్లో భారతదేశం లో జరుగుతున్న రాజ్యసభ ఎన్నికల సందర్భంగా మధ్యప్రదేశ్ నుంచి నామినేషన్ దాఖలు చేసిన తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ నామినేషన్ వేయడం జరిగినది కానీ నిన్న సాయంత్రము ఎన్నికల అధికారి రాజ్యసభ నామినేషన్ తిరస్కరించడం జరిగినది వరంగల్ పోచమ్మ సెంటర్లో మీనాక్షి నటరాజ్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరించినందుకు నిరసనగా నరేంద్ర మోడీ అమిత్షాల యొక్క దిష్టిబొమ్మను వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ అయూబ్ ఆధ్వర్యంలో దాహనం చేయడం జరిగినది తిరస్కరించినందుకుగాను ఎఐసిసి కార్యదర్శి కేసి వేణుగోపాల్ గారు ఎన్నికల అధికారిని సంప్రదించడానికి ప్రయత్నించగా కనీసం సమాధానం చెప్పకపోగా తెలంగాణలో క్రిమినల్ కేసు ఉన్నదని చెప్పి తిరస్కరం తిరస్కరించారు కానీ దానికి సంబంధించిన ఏ విధమైన ప్రూఫ్ గానీ బహిర్గతం చేయకపోవడం బిజెపి యొక్క నిరంకుశత్వానికి అద్దం పడతా ఉంది రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ చోట యాత్ర ద్వారా బిజెపి ఓటు చోరీ చేస్తా ఉందని చెప్పి దేశం మొత్తం ఓవైపు ప్రచారం చేస్తా ఉంటే నరేంద్ర మోడీ అమిషాలు కాదు సీట్ చోరీ కూడా చేస్తామని చెప్పి దీని ద్వారా నిరూపించుకోవడం జరిగినది ఈ యొక్క సీట్ చోరీ ద్వారా రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం అపాసపాలు చేయడం సంకేతంగా భావించాలి ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబానికి చెందిన మీనాక్షి నటరాజ్యంని గుర్తించి కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సీటు ఇస్తే కార్పొరేటర్లకు అండగా ఉండే బిజెపి పార్టీ దానిని జీర్ణించుకోలేక దొంగ చాకులు చెప్పి ఆమె యొక్క నామినేషన్ తిరస్కరించడం సిగ్గుచేటు అని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ తెలిపినారు క్షమాపణ చెప్పుతూ మీనాక్షి నట్రాజన్ దాఖలు చేసిన నామినేషన్ను అమలుపరచాలని చెప్పి డిమాండ్ డిమాండ్ చేయడం జరిగినది రానున్న రోజుల్లో బిజెపి యొక్క కుటిలత్వాన్ని ప్రతి గ్రామాన అలాగే దేశం మొత్తం తెలిసే విధంగా కార్యక్రమాలు తీసుకుంటామని బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు గుండేటి నరేందర్, బసవరాజు శిరీష శ్రీమాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్గొండ రమేష్, జన్ను రవి, కరాటే ప్రభాకర్, ఆరెల్లి రవి, యువజన కాంగ్రెస్ నాయకుడు కొరివి పరమేష్,సలీం పాషా, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోరంటల రాజు, మాజీ కార్పొరేటర్లు దామెర సర్వే, జన్ను రవి, జన్ను అరుణ్, మహిళా అధ్యక్షురాలు నారగోడు స్వప్న, సోషల్ మీడియా ఇంచార్జ్ సోమలక్ష్మి, కొయ్యడ ఉమా, గిన్నారం రాజు, కోదాటి అనిల్, తోట హరీష్, రాముల బాబురావు, నరియ శ్రీనివాస్, గజల్ లింగమూర్తి, జన్ను ఆదామ్, జై సన్, దినేష్,తజముల్కాన్, కొద్దూస్, బోలేశా ప్రవీణ్, సత్తార్, నసీర్, మసుక్, పుష్ప సాయి తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాల నియంత్రణ సాధ్యం.

## ఆపరేషన్స్ డీజీపీ అనిల్ కుమార్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ప్రజల భాగస్వామ్యం, సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను నియంత్రించగలమని డిజిపి అనిల్ కుమార్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణలో భాగం వరంగల్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని మాంగళ్య కల్యాణ వేదికలో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథి ఆపరేషన్స్ డీజిపీ అనిల్ కుమార్ తో పాటు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముందుగా ముఖ్య అతిధుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన స్థానిక ప్రజలు, యువత ఉద్దేశిస్తూ డిజిపి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా గతం లో 1లక్ష73 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని, దీని కారణంగా దేశ జీడీపీ 3శాతం నష్టం జరుగుతోందని. మన తెలంగాణ రాష్ట్రంలో గత ఏడాది 7వేలకు పై ప్రజలు రోడ్డు ప్రమాదాల్లో మరణించారని. దీని కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ఎన్ని భారీ ప్రమాదాలు జరిగిన ప్రజల్లో మార్పు రావడంలేదని, విదేశాల్లో ట్రాఫిక్ రూల్స్ అతి కఠినంగా ఉంటాయని అక్కడ ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే వీళ్ళల్లో జరిమాలను విధించబడతాయని, కానీ మనదేశంలో మాత్రం ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే తక్కువ గా జరిమానాలు విధించడం ద్వారా వాహనదారులకు భయం లేదని,మన దేశంలో రోడ్డు ప్రమాదాలకు ఇది కూడా ఒక కారణమని,ట్రాఫిక్ రూల్స్ మీ భద్రత కోసమని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబందనాలు పాటిస్తే ఎన్నో రోడ్డు ప్రమాదాలను నివారించగలమని, అరైవ్ అలైవ్ ముఖ్య ఉద్దేశం వాహన దారుడు స్వీయ రక్ష పాటిస్తూ క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకోవడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని, గత ఆరు నెలలుగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా వరంగల్ కమిషనరేట్ పరిధిలో 15 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గు ముఖం పట్టాయని, ప్రతి ఒక్కరు తమ వంతు భాధ్యత భావిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని ప్రజల భాగస్వామ్యంరోడ్డు ప్రమాదలను నివారించగలమని డీజీపీ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మన రాష్ట్రం అలాగే రాష్ట్రంలో సంవత్సరంలో తొమ్మిది వందల హత్య జరుగుచుండగా, రోడ్డు ప్రమాదాల్లో మాత్రం ప్రతి సంవత్సరం సుమారు 8వేల మందికి పైగా మరణిస్తున్నారని ఇది ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన విషయమని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనం నడపటం ద్వారా ఈ సమస్య పరిష్కరించుకోగలమని తెలిపారు.అంతకు ముందుగా కార్యక్రమం జరిగే ఆవరణలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలు సంబంధించి ప్రమాదానికి గురైన వాహనాలను ప్రదర్శనకు ఉంచి ప్రమాదం జరిగిన తీరును అధికారులు డిజిపికి వివరించారు, ట్రాఫిక్ రూల్స్ అతి క్రమిస్తే జరిగే పరిణామాలపై జాగృతి కళాబృందం, ట్రాఫిక్ పోలీసులు అవగాహన సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం డీజీపీ చేతుల మీదుగా డైవింగ్ ప్రతిభ కనబరిచిన పోలీస్, ఆర్టీసీ డ్రైవర్లకు ప్రశంస పత్రాలను అందజేయగా, యువతకు హెల్మెట్లు, ఆటో డ్రైవర్లకు కంటి అద్దాలను అందజేశారు. చివరగా ట్రాఫిక్ నిబందనలు పాటిస్తామని స్థానిక యువతతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు రాజమహేంద్ర నాయక్, అంకిత్ కుమార్, ధార కవిత, అదనపుడిసిపి ప్రభాకర్ రావు, ఏసీపీలు భీమ్ శర్మ, నర్సయ్య, సత్యనారాయణ తో పాటు వెస్ట్ జోన్, ట్రాఫిక్ కు చెందిన ఇన్స్ స్పెక్టర్లు, ఎస్. ఐ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్ట్స్ కళాశాలలో పీజీ పరీక్షల నిర్వహణను పరిశీలించిన కేయూ వీసీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహిస్తున్న పీజీ చివరి సెమిస్టర్ పరీక్షల నిర్వహణ తీరును బుధవారం విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాపరెడ్డి పరిశీలించారు. హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన ఆయన పరీక్షల నిర్వహణ, పర్యవేక్షణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పరీక్షా హాళ్లు, ప్రశ్నపత్రాల పంపిణీ విధానం, ఇన్విజిలేషన్ నిర్వహణ, పరీక్షా కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించిన వైస్ ఛాన్సలర్ పరీక్షలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు, నిర్లక్ష్యాలకు తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, అధ్యాపకులు, పరీక్షల నిర్వహణ సిబ్బంది పాల్గొన్నారు.



## బాధితుడుని పరామర్శించిన చల్మెడ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామానికి చెందిన గోపు మల్లేశం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా చల్మెడ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారిని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.



## కనగర్తి నూతన గ్రామ పంచాయతీ భవనానికి కాంట్రాక్టర్ తాళం..!

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనానికి కాంట్రాక్టర్ అండెం మల్లారెడ్డి తాళం వేశారు..గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులు పూర్తి చేసి రెండేళ్లు గడుస్తున్నా తనకు రావాల్సిన రూ. 1.50 లక్షల బిల్లు ఇప్పటికీ చెల్లించలేదని కాంట్రాక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు..
అప్పటి సర్పంచ్, వార్డు సభ్యులు అధికారులు బిల్లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారని, అయితే ఇప్పటివరకు డబ్బులు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని తెలిపారు. గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం వల్ల తాను నష్టపోయానని వాపోయారు తనకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని అధికారులను వేడుకుంటున్న మల్లారెడ్డి, బిల్లు చెల్లించిన తర్వాతే గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించుకోవాలని స్పష్టం చేశారు ఈ ఘటన గ్రామంలో చర్చనీయాంశంగా మారగా, సంబంధిత అధికారులు ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది..గ్రామాభివృద్ధి కోసం నిర్మించిన పంచాయతీ భవనం ఇప్పుడు బకాయిల వివాదంతో వార్తల్లో నిలిచింది రెండు సంవత్సరాలుగా బిల్లు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్ ఏకంగా భవనానికి తాళం వేయడం కలకలం రేపుతోంది. తనకు రావాల్సిన రూ. 1.50 లక్షలు చెల్లించే వరకు భవనం ప్రారంభించవద్దని కాంట్రాక్టర్ తెలిపారు.





# బిక్నూర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామసభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్











**గ్రామ సభలో హెల్మెట్ లను అందించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అడిషనల్ ఎస్పీ నర్సింహా రెడ్డి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బుధవారం బిక్నూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామసభలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా గ్రామస్థుల సమస్యలు, అభివృద్ధి అవసరాలు, సంక్షేమ పథకాల అమలు తీరును గ్రామస్థులతో కలిసి సమీక్షించారు. గ్రామ ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులు వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో నాలుగు దఫాలుగా నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రామసభల ద్వారా గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.గ్రామంలో ఉన్న పూరి గుడిసెలను గుర్తించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో 10 పూరి గుడిసెలను గుర్తించినట్లు తెలిపారు.ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహిస్తూ, 18 సంవత్సరాలు నిండిన అర్హులైన వారిని ఓటరు జాబితాలో నమోదు చేయడం, డబుల్ ఓటర్ల పేర్లను తొలగించడం జరుగుతోందని పేర్కొన్నారు.జన సంరక్షణ -- మన సంరక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 36 వేల కందకాలను తవ్వడం జరిగిందని తెలిపారు.గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అదేవిధంగా, రైతులకు ఆయిల్ పామ్ సాగుపై విస్తృత అవగాహన కల్పించి, పంట విస్తీర్ణాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, గ్రామసభల ద్వారా ప్రజల సమస్యలకు వేగవంతమైన పరిష్కారం లభిస్తుందని తెలిపారు.“అరైవ్ అలైవ్” కార్యక్రమాన్ని నిర్వహించి, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేసి, ప్రతి ప్రయాణంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు భద్రతా నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించి ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఛాణూక్యా నర్సింహా రెడ్డి, అదనపు కలెక్టట్ వీఎ గిరి, గ్రామ సర్పంచ్ రేఖ, సంబంధిత జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గాంధారి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ కురుపాటి రఘు కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా ఎస్పీ







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా గాంధారి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ కురుపాటి రఘు గుండెపోటుతో నిన్న ఆకస్మికంగా మరణించడం పట్ల జిల్లా పోలీసు శాఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ బాన్సువాడలోని మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రఘు భార్య శ్రీమతి రజిని, కుమార్తెలు రసజ్ఞ (8వ తరగతి), అమూల్య (6వ తరగతి), తల్లి చంద్రకళ ని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, 2012 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ కురుపాటి రఘు విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసే పోలీస్ సిబ్బందిలో ఒకరని పేర్కొన్నారు. ఆయన మరణంతో పోలీస్ శాఖ ఒక మంచి కానిస్టేబుల్‌ను, కర్తవ్యనిరతిగల సహచరుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఘు కుటుంబానికి జిల్లా పోలీస్ శాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎస్పీ హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ముఖ్యంగా పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మనోధైర్యాన్ని కోల్పోకుండా ముందుకు సాగాలని సూచించారు.రఘు సేవలను స్మరించుకుంటూ జిల్లా పోలీసు శాఖ తరపున ఘన నివాళులు అర్పించిన ఎస్పీ, ఆయన అంకితభావం, సేవా తపన పోలీస్ శాఖలో చిరస్థాయిగా గుర్తుండిపోతాయని పేర్కొన్నారు.“కర్తవ్య నిర్వహణలో నిబద్ధతతో పనిచేసిన కానిస్టేబుల్ కురుపాటి రఘు సేవలు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలిచిపోతాయి. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను” అని ఎస్పీ అన్నారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ టౌన్ ఎస్‌హెచ్ఓ శ్రీధర్, బాన్సువాడ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తిరుపయ్య, సదాశివనగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. సంతోష్ కుమార్, గాంధారి ఎస్ఐ మహేందర్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను హత్య చేసి ప్రమాదంగా చిత్రీకరణ

## భార్య--ప్రియుడు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

వివరాలు వెల్లడించిన ఎల్లారెడ్డి డిఎస్పి యస్. శ్రీనివాస్ రావుఅక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడనే నెపంతో, ఇన్సూరెన్స్ డబ్బుల కోసం భర్తను అత్యంత దారుణంగా హత్య చేసి, దానిని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించిన భార్య మరియు ఆమె ప్రియుడి గుట్టును కామారెడ్డి జిల్లా సదాశివనగర్ పోలీసులు రట్టు చేశారు. నిందితులిద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.తేదీ 22-05-2026 న మర్కల్ గ్రామానికి చెందిన కంచర్ల రేణుక తన భర్త కంచర్ల రాజయ్య (45) రాత్రి వ్యవసాయ క్షేత్రానికి వెళ్తుండగా గుర్తు తెలియని జంతువు అడ్డురావడంతో బైక్ అదుపు తప్పి పడిపోయి మృతి చెందాడని సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో సదాశివనగర్ సీఐ సంతోష్ కుమార్ నేతృత్వంలోని దర్యాప్తు బృందం సంఘటనా స్థలాన్ని పరిశీలించింది. సాక్షుల వాంగ్మూలాలు సేకరించడంతో పాటు, సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు మరియు పోస్టుమార్టం నివేదికను క్షుణ్ణంగా పరిశీలించింది. ఈ దర్యాప్తులో ఇది ప్రమాద మరణం కాదని, తలపై బలంగా కొట్టడం వల్ల జరిగిన పక్కా ప్రణాళికాబద్ధమైన హత్యగా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.
దర్యాప్తులో భాగంగా మర్కల్ గ్రామానికి చెందిన వ్యవసాయదారుడు కంచర్ల గంగశేఖర్ (37) ను అదుపులోకి తీసుకుని విచారించగా షాకింగ్ నిజాలు వెలుగులోకి వచ్చాయి. మృతుడి భార్య రేణుకతో గంగశేఖర్‌కు గత నాలుగు సంవత్సరాలుగా అక్రమ సంబంధం కొనసాగుతోంది. తమ బంధానికి భర్త రాజయ్య అడ్డుగా ఉన్నాడని భావించడంతో పాటు, అతను చనిపోతే వచ్చే ఇన్సూరెన్స్ డబ్బులను పొందవచ్చనే దురాశతో ఇద్దరూ కలిసి రాజయ్యను హతమార్చాలని కుట్ర పన్నారు.ఈ కుట్రలో భాగంగా 21-05-2026 న గంగశేఖర్ ముందస్తు ప్రణాళికతో ఐరన్ రాడ్ తీసుకొని వెళ్లి, రాజయ్యను గాంధారి ప్రాంతానికి పిలిపించి మద్యం తాపించి మత్తులోకి నెట్టాడు. అనంతరం తిర్మన్‌పల్లి గ్రామ శివారులో రాత్రి వేళ మత్తులో ఉన్న రాజయ్య తలపై ఐరన్ రాడ్‌తో బలంగా కొట్టి దారుణంగా హత్య చేశాడు.



అనంతరం ఘటనను రోడ్డు ప్రమాదంలా చిత్రీకరించేందుకు మృతదేహం మరియు మోటార్ సైకిల్‌ను అక్కడే అమర్చి పరారయ్యాడు.
పోలీసుల విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. అతని సమాచారం మేరకు హత్యకు ఉపయోగించిన ఐరన్ రాడ్, మృతుడి మోటార్ సైకిల్, నిందితుల మొబైల్ ఫోన్లు మరియు ఇతర సాంకేతిక ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నా1 -- కంచర్ల గంగశేఖర్ (ప్రియుడు), -- కంచర్ల రేణుక (భార్య) నిందితులైన ఇద్దరినీ అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచడం జరిగిందని డీఎస్పీ వెల్లడించారు. ప్రారంభంలో కేవలం రోడ్డు ప్రమాదంగా కనిపించిన ఈ కేసును అత్యంత సూక్ష్మంగా దర్యాప్తు చేసి అసలు నిజాన్ని వెలికితీసిన సదాశివనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ పుష్ప రాజు, ఎస్సై సిద్దిక్ మరియు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించినట్లు డీఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు.

# మంజీరా ఎత్తిపోతల పథకం భూసేకరణపై ఆర్ఆర్ కమిటీ సమీక్ష

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



మంజీరా ఎత్తిపోతల పథకం కోసం చేపడుతున్న భూసేకరణ ప్రక్రియపై ప్రాజెక్టు స్థాయి పునరావాస మరియు పునర్నిర్మాణ కమిటీ బుధవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించింది.ఈ సందర్భంగా పిట్లం మండలంలోని నాగంపల్లి, పెద్ద అన్నారం గ్రామాల్లో మంజీరా ఎత్తిపోతల పథకం కోసం చేపడుతున్న భూసేకరణ అంశాలను కమిటీ పరిశీలించింది. భూసేకరణలో అత్యల్ప విస్తీర్ణంలో మాత్రమే భూములను సేకరిస్తుండటంతో ఎటువంటి నివాస గృహాల నిర్వాసనం జరగడం లేదని, స్థానిక కుటుంబాల జీవనోపాధిపై కూడా ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండదని కమిటీ అభిప్రాయపడింది.ఈ నేపథ్యంలో నాగంపల్లి, పెద్ద అన్నారం గ్రామాల్లో సేకరిస్తున్న భూములకు సంబంధించి భూ సేకరణ, పునరావాసం మరియు పునర్నిర్మాణంలో న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు చట్టం-2013 ప్రకారం పునరావాస, పునర్నిర్మాణ ప్రయోజనాలు వర్తించవని కమిటీ నివేదించింది.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), బాన్సువాడ ఆర్డీవో, నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సీపీవో, పిట్లం తహసీల్దార్, ఎస్‌బీఐ పిట్లం శాఖ మేనేజర్‌తో పాటు ఆర్‌డఆర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నాంపల్లి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ 5వ వార్డు మున్సిపల్ పరిధిలోని నాంపల్లి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు తీయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఐదవ వార్డ్ కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ కురుమ సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రజలు భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాలు సమర్పించుకున్నారు ఆ పోచమ్మ తల్లి అనుగ్రహం ఊరి ప్రజల మీద ఉండాలని కోరుకున్నారు ఇచ్చట కురుమ సంఘం సభ్యులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు





# నెహ్రూ రికార్డును అధిగమించిన ప్రధాని మోడీ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బీజేపీ నేతల ప్రత్యేక పూజలు
వేములవాడ రూరల్ మండలాధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయుంరోగ్యాలతో క్షేమంగా ఉండాలని కాంక్షిస్తూ వేములవాడ రూరల్ మండలాధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో మండలంలోని ఎదురుగట్ల వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారతదేశాన్ని సుదీర్ఘకాలం (4398 రోజులు) పాలించిన ప్రధానిగా జవహర్‌లాల్ నెహ్రూ నెలకొల్పిన రికార్డును, సుమారు 60 సంవత్సరాల తర్వాత నేడు నరేంద్ర మోడీ అధిగమించిన శుభ తరుణాన్ని పురస్కరించుకుని ఈ పూజా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ... మోడీ నేతృత్వంలో దేశం ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని, ప్రజల సంక్షేమం కోసం ఆయన మరెన్నో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకునేందుకు భగవంతుడు తగిన శక్తినీ, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బండ మల్లేశం, ఎదురుగట్ల సర్పంచ్ గడారి సంధ్య తిరుపతి, ఫాజిల్నగర్ ఉపసర్పంచ్ పోగుల రాకేష్, మండల ఉపాధ్యక్షుడు గుంటి వంశీకృష్ణ, మండల కార్యదర్శులు చందం కుమార్, మందా రాజేందర్, బూత్ అధ్యక్షులు మారంపల్లి కరుణాకర్, బండ గోపాల్, సీనియర్ నాయకులు సార నర్సయ్య, సామోజీ గౌతమ్, నందగిరి రాహుల్, ఎగుర్ల శ్రీనివాస్, నేరెళ్ల రాజయ్యలతో పాటు స్థానిక గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# పెరిగిన ధరలను తగ్గించాలంటూ సిపిఐ కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా వినతి పత్రం సమర్పణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన అనంతరం ధర్నా నిర్వహించి. కలెక్టర్ కార్యాలయం లో ఏవో వరప్రసాద్ కి పెరిగిన ధరలను తగ్గించాలని వినతి పత్రం ఇచ్చిన సిపిఐ నాయకులు అనంతరం కామారెడ్డి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి .ఎల్. దశరథ్ మాట్లాడుతూ. పెరిగిన నిత్యవసర ధరలను పెట్రోల్. డీజిల్. గ్యాస్. ధరలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తగ్గించారని వారన్నారు. పెరిగిన ధరల వల్ల పేద మధ్యతరగతి ప్రజల కాలం వెళ్ళదిస్తున్నారని వారన్నారు. క్రూడ్ ఆయిల్ ధరలు పెంచకున్నా పెట్రోల్ గ్యాస్ డీజిల్ పైన పెనుబారం మోపడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిగ్గుచేటని వారన్నారు. ఇప్పటికైనా పెంచిన ధరలను నియంత్రించాలని లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారన్నారు. ఇప్పటికే అంబానీ ఆదానిలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని గతంలో ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయకపోగా సామాన్యుడు బతికి అవకాశాన్ని కూడా పెంచిన ధరల వల్ల నిత్యం కాలం ఎలా తీస్తున్నారని వారన్నారు ఇప్పటికైనా పెంచిన ధరలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించాలని పేద మధ్య తరగతి ప్రజలకు అనుకూలంగా ధరలు ఉండాలని భారత కమ్యూనిస్టు పార్టీగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయం ముందు . ధర్నా. నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్. దశరథ్. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజ్. సిపిఐ కామారెడ్డి పట్టణ కార్యదర్శి రాజిరెడ్డి. సిపిఐ నాయకులు ప్రవీణ్ శ్రీనివాస్ రఫిక్.. అశోక్. కే శ్రీనివాస్. శివ ప్రసాద్ సంపత్ కుమార్ రాజేష్ ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు.



# బేస్తవారిపేట కోల్డ్ స్టోరేజ్ సమీపంలో బొలెరో బోల్తా

**కంభం.జూన్10 నీలగిరి వార్త:**

మార్కాపురం జిల్లా బేస్తవారిపేటలోని కోల్డ్ స్టోరేజ్ సమీపంలో అమరావతి -- అనంతపురం ,జాతీయ రహదారిపై బుధవారం ఉదయం బొలెరో వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై బేస్తవారిపేట పోలీసులు ఆరా తీస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.



# పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలి

**ఒంగోలు జూన్ 10 నీలగిరి వార్త:**

పిఆర్సి కమిషన్ వెంటనే నియమించాలని ఐ ఆర్ తక్షణమే ప్రకటించాలని ఏపీ జేఏసీ అమరావతి ప్రకాశం జిల్లా శాఖ జిల్లా చైర్మన్ పిన్నిక మధుసూదన్ రావు డిమాండ్ చేశారు. ఒంగోలు ఏపీ జేఏసీ అమరావతి ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ భవనంలో మీడియా సమావేశం నిర్వహించి.తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ డిఎ, పిఆర్సి, ఎస్ఎల్ లకు సంబంధించి పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, రిటైర్డ్ ఉద్యోగులకు గత ప్రభుత్వం తగ్గించిన అడిషనల్ క్వాంటం కు ఆఫ్ పెన్షన్ పునరుద్ధరించాలని, రిటైర్డ్ ఉద్యోగికి రావలసిన బకాయిలను పేస్లిప్పులో చూపించాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం మహిళా ఉద్యోగులకు ఇచ్చిన రెండు సంవత్సరాల చైల్డ్ కేర్ సెలవులను రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు కూడా అమలు చేయాలని, ఐదు రోజుల పని దినాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఇంకా అనేక సమస్యలను వారు మీడియా సమావేశంలో తెలియజేశారు. సమస్యలను పరిష్కరించని నేపథ్యంలో ఉద్యోగులందరూ ఉద్యమానికి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. జనరల్ సెక్రటరీ ఎస్ పోలయ్య ట్రెజరర్ జేబీఎస్ కుమార్,వైస్ చైర్మన్ ఊతకోలు శ్రీనివాసరావు, ఏపీహెచ్ఎం డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ యు. వెంకట్రావు, సెక్రటరీ కె.వెంకటేశ్వర్లు, ఒంగోలు డివిజన్ చైర్మన్ బి సాయి శ్రీనివాసరావు,జాయింట్ సెక్రటరీలు పి సురేష్ బాబు, ప్రశాంత్, బి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.






# మట్టిలోని మాణిక్యాలు..ఘనమైన ఫలితాలు





## ప్రభుత్వ కళాశాలలకు దిక్సూచిగా కె.ఎం.పాండు మెమోరియల్ గవర్నమెంట్ వొకేషనల్ జూనియర్ కాలేజ్.

**కుత్బుల్లాపూర్ నీలగిరి వార్త ప్రతినిధి టి. రమేష్ :**

తాము పేదరికంలో జీవిస్తున్నా తమ పిల్లలు మాత్రం ఉన్నత చదువులు చదవాలని ఆలోచించే తల్లిదండ్రులు అప్పు చేసి మరి ఫీజులను చెల్లిస్తూ చదివిస్తుంటే, మరికొందరు తల్లిదండ్రులు మాత్రం తమకు ఉన్నత దాంట్లో పిల్లలను చదివించి ప్రయోజకులను చేయాలనుకుంటారు మరి కొంతమంది. ఇలాంటి వారికే వరప్రదాయనిగా మారింది "కెఎం. పాండు మెమోరియల్ గవర్నమెంట్ ఒకేషనల్ జూనియర్ కళాశాల – కుత్బుల్లాపూర్". మొట్టమొదటిసారిగా ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ఔరా అనిపిస్తున్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే ఆ ప్రజా నాయకుడి తపన, ప్రైవేట్ కళాశాల దీటుగా ఆ ప్రభుత్వ కళాశాలలో అందుతున్న సౌకర్యాలు, ఉపాధ్యాయుల బోధనా విధానం వెరసి నేడు ఇంతటి విజయాన్ని చేకూర్చి పెట్టాయి.

**కళాశాల ఏర్పాటు ఉద్దేశ్యం...**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పేద విద్యార్థులకు ఉన్నతమైన వృత్తి విద్యను అందించాలనే లక్ష్యంతో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎల్పి విప్ కేపీ.వివేకానంద్ తన సొంత నిధులతో వారి తండ్రిగారైన కె.ఎం.పాండు జ్ఞాపకార్థం నిర్మింపచేసి 17, ఆగస్ట్ 2023 ప్రారంభోత్సవం చేసుకోగ మొదటి విద్య సంవత్సరంలో 368 విద్యార్థులతో ప్రారంభమైన ఈ కళాశాల 2025 – 2026 విద్యా సంవత్సరం నాటికి 926 మంది విద్యార్థులతో "ఇంతింతై వటుదింతై" అన్నట్టుగా ప్రతి విద్యా సంవత్సరంలో విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్య పెరుగుతూ ఇతర ప్రభుత్వ కళాశాలలకు దిక్సూచిగా మారింది "కెఎం. పాండు మెమోరియల్ గవర్నమెంట్ ఒకేషనల్ జూనియర్ కళాశాల – కుత్బుల్లాపూర్".

**బివినూత్నమైన వృత్తి విద్యా కోర్సులు.ఉపాధి కల్పనే లక్ష్యం...**

కళాశాల ప్రారంభమైన మొదటి విద్యా సంవత్సరం నుంచే లైఫ్ సైన్సెస్ కోర్సులతో పాటు ఉపాధిని కల్పించే కోర్సులను విద్యార్థులకు అందజేస్తూ కళాశాల మంచి పేరు గడిచింది. వృత్తి విద్యా కోర్సుల్లో భాగంగా బైపిసి, ఎంపీసీ, సీఈసీ, హెచ్ఇసి కోర్సులతోపాటు మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ ( ఎంపిహెచ్డబ్ల్యు ), మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (ఎం.ఎల్.టీ), కంపెనీ సెక్రటరీ (సిఎస్), ఎలక్ట్రికల్ టెక్నీషియన్ (ఈటీ), ఫార్మా టెక్నాలజీ వంటి కోర్సులను అందిస్తుండటంతో విద్యార్థుల ప్రవేశాలు ఘనీయంగా పెరిగాయి. గత విద్యా సంవత్సరంలోప్రవేశపెట్టిన ఫార్మా టెక్నాలజీ కోర్సులోనూ 98% విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభుత్వ కళాశాలలు కూడా ప్రైవేట్ కళాశాలలకు ఏ మాత్రం తీసుకోవంటూ నిరూపించారు.

**మట్టిలో మాణిక్యాలు...ఘనమైన ఫలితాలు..**

విద్యాభ్యాసంలో తమ పేదరికం ఎప్పటికీ అడ్డు కాదు అంటూ ఈ కళాశాల విద్యార్థులు 2026వ సంవత్సరంలో సాధించిన ఫలితాలే నిదర్శనం. ఈ క్రమంలో మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ కోర్సులో జీ. భాగ్యశ్రీ (981) మార్కులు సాధించగా, ఎం.ఎల్.టీ కోర్సులో కే. పూజిత (970) మార్కులు సాధించగా, కంపెనీ సెక్రటరీ కోర్సులో ఏ. అక్షయ (966), టీ.రోషిని (966) మార్కులు సాధించగా, ఎలక్ట్రికల్ టెక్నీషియన్ కోర్సులో ఎం. లిఖిత (943), పి. శ్రీహరి (936) సాధించగా, ఎంపీసీ – 2 లో 1000 మార్కులకు గాను పి. జోష్ణ (981), వి.వర్షిత (951), వడ్ల వర్షిత (940) సాధించగా, బైపిసి-1 లో 470 మార్కులకు గాను వాలియా జబీన్ (428) సాధించగా, సిఇసి – 2 లో 1000 మార్కులకు గాను బి. సంజన (839) మార్పులను సాధించగా, హెచ్ఈసి-2 లో 1000 మార్కులకు గాను కె. మాలతి(882) మార్కులు సాధించారు.

**ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే గారి సత్కారం.**

ఉత్తమ ఫలితాలతో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన విద్యార్థులను ఈరోజు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద శాలువాలతో సత్కరించారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ.... విద్యాభ్యాసం ద్వారానే మనలోని అజ్ఞానాన్ని రూపుమాపవచ్చని నమ్మే మా నాన్నగారైన "కె. ఎం.పాండు" సంకల్పానికి నిదర్శనంగా ప్రతి నిరుపేద విద్యార్థులకు ఉపాధి కల్పనతో కూడిన ఉన్నత విద్యను అందించాలనే ధ్యేయంతో ఏర్పాటుచేసిన ఈ వొకేషనల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులు ఇదేవిధంగా ఉన్నత విద్యతో ఉజ్వల భవిష్యత్తును రూపొందించుకోవాలని ఆశీర్వదించారు. రానున్న రోజుల్లో నిరుపేద విద్యార్థులకు ఉపాధిని కల్పించే మరిన్ని కోర్సులను ప్రారంభించడంలో కళాశాల ప్రిన్సిపల్ లకు నా సహాయ సహకారాలు ఉంటాయన్నారు. విద్యార్థుల ప్రవేశాలకు అనుగుణంగా అదనపు తరగతి గదులను నిర్మింప చేస్తామని, సుదూర ప్రాంతాల నుండి విద్యాభ్యాసం కోసం పాఠశాలకు వచ్చే కళాశాల సిబ్బంది, విద్యార్థుల కోసం బస్టాప్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కేఎం.పాండు గవర్నమెంట్ వొకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ మైమూన్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాగేందర్, కళాశాల సిబ్బంది, వెలుగు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఫౌండర్ నారాయణరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ చేతుల మీదుగా "హ్యాపీ ఏంజిల్స్ స్కూల్" ప్రారంభం






**కుత్బుల్లాపూర్ నీలగిరి వార్త ప్రతినిధి టి. రమేష్ :**

ఈరోజు 125 – గాజుల రామారం డివిజన్ దేవేందర్ నగర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన "హ్యాపీ ఏంజిల్స్ స్కూల్" ను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పిల్లల బంగారు భవిష్యత్తుకు తొలిమెట్టు ప్లే స్కూల్ లని, విద్యార్థులు ఆనందంగా విద్యను అభ్యసించడంలో హ్యాపీ ఏంజిల్స్ స్కూల్ మంచి పేరు గడించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్ షేపర్డ్ స్కూల్ కరెస్పాండెంట్ కరుణాకర్, పాఠశాల కరస్పాండెంట్ జయరాం, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, చెట్ల వెంకటేష్, చిన్నా చౌదరి, ఎండి.మసూద్, హమీద్, వాహీద్, ఆసిఫ్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక అందించనున్న కలెక్టర్ రాజాబాబు

## 25వేల ఎకరాలతో పారిశ్రామిక హబ్ గా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టిన ప్రభుత్వం

**దొనకొండ జూన్ 10 నీలగిరి వార్త**

దొనకొండలో పారిశ్రామిక అవసరాలకు అందుబాటులో ఉన్న భూముల సమగ్ర వివరాలను రెండు వారాలలోగా ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. బుధవారం ఆయన జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, అద్దంకి ఆర్డిఓ విజయజ్యోతి కుమారిలతో కలిసి దొనకొండ మెగా పారిశ్రామిక హబ్ లోని వివిధ బ్లాకులను సందర్శించారు. ఈ హబ్ లో పరిశ్రమల స్థాపనకు వచ్చిన ప్రతిపాదనలు, అవసరతలు, స్థానిక పరిస్థితులపై ఆయన ఆరా తీశారు. అనంతరం ఆయా అంశాలపై తహసిల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

దొనకొండ ప్రాంతాన్ని 25వేల ఎకరాలతో పారిశ్రామిక హబ్ గా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఇప్పటికే బీడీఎల్, ఏపీజిఈసి, భవ్య ఇండస్ట్రీ సంస్థలు ఇక్కడ పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చాయన్నారు. బీడీఎల్ సంస్థ కోరిన స్థలం సమీపంలోనే హెయిర్ స్ట్రిప్ ఉండడంతో క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించేందుకు తాను వచ్చినట్లు చెప్పారు. ఈ 25 వేల ఎకరాలతో కూడిన హబ్ లో భూసేకరణ త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ, పట్టా, అసైన్డ్, పోరంబోకు తదితర రకాల భూముల సర్వేను కూడా రెండు వారాల్లోగా పూర్తిచేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు.



నీటి ఇబ్బందులు తొలగించాము

దొనకొండ మండలంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాంతంలో ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేసినవారికి బిల్లులను పూర్తిస్థాయిలో చెల్లించామన్నారు. త్వరలోనే వెలుగొండ ప్రాజెక్ట్ ద్వారా కూడా ఈ ప్రాంతానికి నీళ్లు రప్పించి పారిశ్రామికంగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారి వెంట ఎంపీడీవో వసంతరావు నాయక్, తహసిల్దార్ ఉమాదేవి, ఇతర అధికారులు ఉన్నారు.

# రాజీవ్ గృహకల్ప చిరు వ్యాపారుల షాపులు తొలగించవద్దు

## ఎమ్మెల్యే, జోనల్ కమిషనర్‌కు వినతిపత్రాలు

**కుత్బుల్లాపూర్ నీలగిరి వార్త ప్రతినిధి టి. రమేష్ :**

జగద్గిరిగుట్ట డివిజన్‌లోని రాజీవ్ గృహకల్ప (ఆర్జీకే) సముదాయంలో జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిరు వ్యాపారుల షాపులను తొలగించవద్దని కోరుతూ ఆర్జీకే సంక్షేమ సంఘం నాయకులు, వ్యాపారులు బుధవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద గౌడ్‌తో పాటు జోనల్ కమిషనర్‌కు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆర్జీకే సముదాయంలో గత 18 ఏళ్లుగా సుమారు 1,779 కుటుంబాలు, దాదాపు 7 వేల మంది జనాభా నివసిస్తున్నప్పటికీ స్థానికంగా ఎలాంటి షాపింగ్ కాంప్లెక్స్ లేకపోవడంతో ప్రజలు నిత్యావసర వస్తువుల కోసం కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన పేద కుటుంబాలు జీవనోపాధి కోసం గత 18 సంవత్సరాలనుండి చిన్నచిన్న షాపులు ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. అయితే ఇటీవల జీహెచ్ఎంసీ అధికారులు మూడు రోజుల్లోగా స్వచ్ఛందంగా షాపులను తొలగించుకోవాలని, లేనిపక్షంలో జేసీబీల సహాయంతో తొలగిస్తామని హెచ్చరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా షాపులను తొలగిస్తే వందలాది కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి నెలకొంటుందని, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. కాబట్టి తమ జీవనాధారమైన షాపులను తొలగించకుండా యథావిధిగా వ్యాపారాలు కొనసాగించుకునే అవకాశం కల్పించి న్యాయం చేయాలని ఎమ్మెల్యే, అధికారులను కోరినట్లు తెలిపారు.



# తాగునీటి సమస్యల పరిష్కారానికి వాటర్ వర్క్స్ కార్యాలయం ఎదుట 131 132 డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**కుత్బుల్లాపూర్ నీలగిరి వార్త ప్రతినిధి టి. రమేష్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 131-కుత్బుల్లాపూర్ మరియు 132-జీడిమెట్ల డివిజన్ల ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలు, లో ప్రెషర్ సమస్య, నీటి సరఫరాలో తీవ్ర అంతరాయాలు, పారిశుధ్య నిర్వహణలో లోపాలు, డ్రైనేజీ వ్యవస్థ సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి ఏ. పి. హెచ్. బి.కాలనీలోని వాటర్ వర్క్స్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గత కొంతకాలంగా 131, 132 డివిజన్లలోని అనేక కాలనీల ప్రజలు తాగునీటి సరఫరా సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా లో ప్రెషర్ తో నీటి సరఫరా కావడం, నిర్ణీత సమయాలకు నీరు అందకపోవడం వల్ల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. అలాగే పలు ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడం, డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతినడం వల్ల ప్రజారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ (జీఎం) గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. 131, 132 డివిజన్లలో తక్కువ నీటి ఒత్తిడి సమస్యను వెంటనే పరిష్కరించడం, తాగునీటి సరఫరాను క్రమబద్ధీకరించడం, పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడం, అవసరమైన చోట్ల డ్రైనేజీ పనులను చేపట్టడం వంటి అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జీఎం గారు సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 131 మరియు 132 డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



